# చదువుతోపాటు ఆటలు ముఖ్యం



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

2లో..


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 14, జనవరి, 2023 16 పేజీలు


## దారులన్నీ
# ఐనవోలు వైపే..

- వేలాదిగా తరలివస్తున్న భక్తజనం
- మల్లన్నను దర్శించుకున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, అద్దంకి దయాకర్, తీన్మార్ మల్లన్న
- నేడు భోగి పర్వదినం...

2 లో..







ఐనవోలు, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటిగా ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయం విరాజిల్లుతుంది. ప్రతి ఏటా మకర సంక్రాంతి నుండి ఉగాది వరకు అత్యంత వైభవంగా ఉత్సవాలు జరుగుతాయి. శుక్రవారం ఉత్సవాలు ప్రారంభం కాగా వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు ఐనవోలు వైపు దారిపట్టి తరలిరావడంతో సందడిగా మారింది. ఉదయం తెల్లవారు జామున భక్తులు ఆలయానికి చేరుకొని విడిది చేశారు.

## సబ్సిడీ గొర్రెల
# పంపిణీలో జాప్యం



2 లో..

### రెండవ విడతలో యూనిట్ ధర పెంచిన ప్రభుత్వం

### బ్యాంకుల్లో తమ వాటాగా డిపాజిట్ చేసిన లబ్దిదారులు

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :** గొల్ల, కురుమ వర్గాల వారి అభ్యున్నతికోసం వృత్తిపరంగా ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు గాను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టింది. మొదటి విడత విజయవంతంగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసింది. రెండవ విడత మాత్రం సమర్థవంతంగా అమలు చేయకపోవడంతో గొర్రెల పంపిణీకి గొర్రెల కాపరులు కొంత కాలంగా ఎదురుచూస్తున్నారు. గొర్రెల కాపరుల సొసైటీలు చెల్లించాల్సిన వాటా ధనం బ్యాంకుల్లో డిపాజిట్ చేసి పంపిణీకి ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో రెండవ విడతగా వేళ్ల మీద లెక్కపెట్టే సంఖ్యలో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే గొర్రెలను పంపిణీ చేసినట్లు సమాచారం. మొదటి విడత గొర్రెల యూనిట్ విలువ తక్కువగా ఉండగా రెండవ విడతలో గొర్రెల యూనిట్‌ల ధరను పెంచారు. దీంతో గొర్రెల కాపరుల సొసైటీ సభ్యులపై మరింత భారం

## కంటివెలుగు ఆహ్వాన పత్రిక
# ప్రతి ఇంటికి అందాలి

కంటి పరీక్షలకు ఆధార్‌కార్డు తప్పనిసరి... సమీక్షలో కలెక్టర్ భవేశ్‌మిశ్రా




16లో..

భూపాలపల్లి, జనవరి 13, ప్రభాతవార్త

జిల్లాలో ఉన్న ప్రతి ఇంటికి కంటి వెలుగు ఆహ్వాన పత్రిక అందేలా కార్యాచరణ రూపొందించుకోవాలని జయశంకర్

మంగపేట, ప్రభాతవార్త


మంగపేట మండలంలో అక్రమాలకు వసూళ్ళకు అడ్డాగా మీసేవా కేంద్రాలు మారాయి, ప్రభుత్వం నిర్ణయించిన రుసుములకు మీసేవా కేంద్రాల్లో తీసుకోరు దానికి ప్రత్యేక రేటు ఉంటుంది. ఆరేటును ఇస్తేనే మీసేవల్లో పనులు జరుగుతాయి. ఈతతంగం అనేక సంవత్సరాలుగా జరుగుతుంది.

## వసూళ్ళకు అడ్డాగా
# మీసేవా కేంద్రాలు

- మీసేవా కేంద్రాల్లో అక్రమ వసూళ్ళు
- బాదితుల పిర్యాదుతో అధికారుల్లో కదలిక
- షోకాజ్ నోటీస్ ఇచ్చిన రెవెన్యూ అధికారులు




వివరాలు 16 లో..



SHOW CAUSE NOTICE

# సబ్సిడీ గొర్రెల పంపిణీలో జాప్యం

(మొదటి పేజీ తరువాయి..)

పడింది. అయినప్పటికీ రెండవ విడత కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం 2017, జూన్ 20న సిద్దిపేట జిల్లా కొండపాకలో సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభించారు. మొదటి విడతలో యూనిట్ విలువ రూ. 1.25 లక్షలుగా నిర్ణయించారు. 75 శాతం ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చింది. 25 శాతం లబ్దిదారుడు చెల్లించారు. ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య అమలు చేస్తుంది. 18 సంవత్సరాలు నిండిన వారు ఈ పథకం కింద గొర్రెలు పొందేందుకు అర్హులు. ఒక్కొక్క యూనిట్‌లో 20 గొర్రెలతో పాటు ఒక పొట్టేలును గొర్రెల కాపరుల సొసైటీ సభ్యులకు మొదటి విడతగా అందజేశారు. 2018, మార్చి నాటికి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ. 1.30 కోట్లు గొర్రెలు పంపిణీ చేసినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. రెండవ విడత పంపిణీలో జాప్యం జరుగుతుండడంతో గొల్ల కురుమలు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా రెండవ విడతలో యూనిట్ విలువ రూ. 1.25 లక్షల నుండి రూ. 1.75 లక్షలకు పెంచారు. 75 శాతం సబ్సిడీ కింద యూనిట్‌కు ప్రభుత్వం రూ. 1,31.250లు చెల్లిస్తుంది. రూ. 43,750 లబ్దిదారుడి వాటాగా ప్రభుత్వం నిర్ణయించింది. ప్రమాదవశాత్తు గొర్రె మరణిస్తే ఒక్కొక్క గొర్రెకు రూ. 5 వేలు, ఒక్కొక్క పొట్టేలుకు రూ. 7 వేలు భీమా కింద చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయించింది. రెండవ విడతలో గొర్రెల పంపిణీకి ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ పంపిణీలో జాప్యం జరుగుతుండడంతో గొల్ల, కురుమలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశుగ్రాసంలో భాగంగా 75 శాతం సబ్సిడీపై గడ్డి విత్తనాలను కూడా సరఫరా చేస్తున్నారు. గొల్ల కురుమలు వృత్తులలో సాధికారత కల్పించడం ద్వారా గ్రామాల్లో ఆర్ధిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ ఆచరణలో సమర్ధవంతంగా కార్యరూపం దాల్చడం లేదు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఒకడుగు ముందుకేసి పథకం అమలుకు నగదు బదిలీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ముందుగా పైలెట్ ప్రాజెక్టు కింద నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గాన్ని ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉప ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుని మునుగోడు నియోజకవర్గ పరిధిలో ఎన్నికలకు ముందే కొందరి గొల్ల కురుముల బ్యాంకు ఖాతాల్లో నగదు బదిలీ ప్రక్రియ జరిగినట్లు సమాచారం. ఉప ఎన్నికల కోడ్‌కు ముందే నగదు బదిలీ చేసిన ప్రభుత్వం రెండవ విడతలో నగదు బదిలీ ప్రక్రియను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించింది. అయినప్పటికీ అమలుకు నోచుకోలేదు. ఈ క్రమంలో గొల్ల, కురుమలు రెండవ విడతలో తమ వాటాగా పైకాన్ని బ్యాంకుల్లో డిపాజిట్ చేసినందున వెంటనే సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేయాలని కోరుతున్నారు.

# దారులన్నీ ఐనవోలు వైపే..

(మొదటి పేజీ తరువాయి..)

వేకువజామునే అర్చకులు స్వామివారికి మేలుకొలుపు తర్వాత శైవాగమ పద్దతిలో అభిషేకాలు స్వామివారి కల్యాణం, రుద్రాభిషేకాలు నిర్వహించారు. భక్తులు పట్నాలు వేసి బోనం వండి భక్తిశ్రద్దలతో మల్లన్నకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ఒడి బియ్యం, వస్త్రాలు, ముత్తైదు సామగ్రి ముట్టజెప్పారు. ఒగ్గు పూజారులు పట్నాలు వేసి పూర్వీకులను స్తూతించారు. బోనాలపై దీపాలు వెలుగించి శివతాండవం చేస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. ఆలయ పరిసరాలు భక్తజనంతో పోటెత్తింది. వల్లుబండకు భక్తులు వరం పట్టారు. శివసత్తుల పూనకాలు డోలు వాయిద్యాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. భక్తుల దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

### స్వామివారికి ప్రత్యేక పూజలు...

స్వామివారికి ఒగ్గుపూజారుల మేలుకొలుపు తర్వాత శైవాగమ పద్దతిలో అర్చకులు నూతన వస్త్రాలంకరణ, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, ధ్వజారోహణం, మహాన్యాస పూర్వక, ఏకాదశ రుద్రాభిషేకము, మహానివేదన, నీరాజన మంత్రపుష్పం తీర్ధప్రసాద వితరణ నిర్వహించారు.

### మల్లన్నను దర్శించుకున్న ప్రముఖులు....

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ దంపతులు, తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌లు వేర్వేరుగా ఆలయానికి చేరుకోగా ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్నాక శేషవస్త్రాలు బహుకరించి తీర్ధప్రసాదాలు అందజేశారు. ముందుగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. బహుజన రాజ్యాధికార వ్యాప్తిలో భాగంగా బహుజనుల ఇష్టదైవం మల్లన్నస్వామి. కాకతీయుల కాలం నాటి ఆలయానికి ఎంతో ప్రాశీశ్యంఉందన్నారు. 20 ఏళ్ల క్రితం వరంగల్‌లో ఓఎస్‌డిగా పని చేసిన సమయంలో స్వామివారిని మొదటి సారి దర్శించుకొని మళ్లీ రావడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణప్రభుత్వ పాలనలో శివాలయాలు, గ్రామ దేవతలు పూర్తిగా నిరాదరణకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ఆలయాలను అభివృద్ధి చేయాలన్నారు. రాబోయే బహుజన రాజ్యాధికారంలో అన్ని మత విశ్వాసలను గౌరవిస్తూ సమానంగా ఆదరణ లభిస్తుందన్నారు. బహుజన రాజ్యాధికార యాత్ర ఉత్సాహ భరితంగా జరుగుతుందని ప్రజల నుండి అపూర్వ ఆదరణ లభిస్తుందన్నారు. టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా మల్లన్నను దర్శించుకోవడం నిజమైన అనుభూతి అన్నారు. విడిపోయిన రెండు తెలుగు రాష్ట్రాలు సుభీక్షంగా ఉండాలని, రాజకీయ శత్రుత్వం పెరగకుండా ప్రజాస్వామ్య వాతావరణంలో రాజకీయం చేసుకోవాలన్నారు. భక్తిపేరు మీద కూడా పెద్దఎత్తున వైసభ్యలు మొదలవుతున్నాయన్నారు. మళ్లీ వచ్చే సంక్రాంతి వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మల్లన్నను వేడుకున్నట్లు తెలిపారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఐనవోలు మల్లన్న మొదటి మెట్టు అయినందున మల్లన్న ఆలయం అభివృద్ధి చెందాల్సినఅవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని, ఆలయానికి చైరమన్ లేకపోవడం మాత్రం విషాదకర అంశమన్నారు. చైరమన్ లేకపోవడంపట్ల బిఆర్ఎస్ పార్టీ వైఫల్యమని విమర్శించారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ మల్లన్న ఆలయం మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. మల్లన్నస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రూపిరెడ్డి సాయిరెడ్డి, బుచ్చిరెడ్డి, సమ్మెట మహేందర్, మేటి చిరంజీవి, కొత్తూరి సునీల్, సమ్మెట రాజు, కబీర్‌దాస్, రహీమ్ పాషా, యాకర సాంబయ్య, ఎలీషా, రాకేష్‌రెడ్డి, పైండ్ల సంపత్, బీఎస్పీ పార్టీ నాయకులు, తీన్మార్ మల్లన్న టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలను ప్రకృతిని ప్రేమించడమే సంక్రాంతి

**కొత్తగూడెంటౌన్, ప్రభాతవార్త :**

పల్లెలను, ప్రకృతిని ప్రేమించడమే సంక్రాంతి పండుగ అని, పంటలు ఇంటికొచ్చే వేల రైతన్నకు కొండత సంతోషాన్ని ఇచ్చే తెలుగింటి లోగిళ్ళ పండుగ సంక్రాంతిని పల్లె వారసులమైన మనమందరం కలిసి మెలిసి సంబురంగా జరుపుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. సీపీఐ అనుబంధ మహిళా, యువజన, విద్యార్థి సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని పాతకొత్తగూడెం, రామటాకీస్ ఏరియా, బర్మాక్యాంపు, కూలీలైన్, సీఆర్‌పీ క్యాంపు ఏరియాల్లో మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు, యువతులు ఉల్లాసంగా ముగ్గుల పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనపర్చారు. రంగురంగుల ముగ్గులతో బస్తీ వీధులు హరివిల్లును తలపించాయి. ఈ



సందర్భంగా ఏర్పాటైన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాల్లో కూనంనేని మాట్లాడారు. నేటి ఆధునిక జీవన విధానంలో తెరమరుగవుతున్న సంస్కృతి, సంప్రదాయాలను పండుగల రూపంలో బ్రతికించుకుంటూ భావితరాలకు అందిస్తున్నామన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్‌పాషా మాట్లాడుతూ .. మహిళలు సమాజ పోకడలపై అవగాహన పెంచుకుని అందుకు అనుగుణంగా నడుచుకోవాలని, మహిళా రక్షణ చట్టాల అమలు, ప్రభుత్వ హామీల సాధన కోసం ఉద్యమాలవైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలను చైతన్య వంతులుగా తీర్చిదిద్దె బాధ్యతను సీపీఐ ప్రజాసంఘాలు స్వీకరించాలని తెలిపారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, కే.చంద్రకళ, మున్నా లక్ష్మీ కుమారి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి సలిగంటి శ్రీనివాస్, నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వ రరావు, కంచర్ల జమలయ్య, నేరెళ్ళ శ్రీనివాస్, జక్కుల గట్టయ్య, నేరెళ్ళ సమాఖ్య కిలారు ప్రసాద్, రవికిరణ్, కే.రత్న కుమారి, ఎల్.సుగుణ, ధనలక్ష్మి, షాహీన్, భాగ్యలక్ష్మి, భానువెంకట్, పాటి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు ఆటలు ముఖ్యం

## క్రీడలను ప్రోత్సహిస్తున్న సీఎం
## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**పాలకుర్తి, జనవరి13 ప్రభాతవార్త :**

విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు ముఖ్యమని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని వావిలాల గ్రామంలో మూడురోజులపాటు జరిగే జిల్లాస్థాయి కబడ్డీ ఆటలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన కబడ్డీ ఆట ఆడి అందరిని ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను కబడ్డీ ఆటలోను, వాలిబాల్ ఆటలో, ఫుట్‌బాల్ ఆటలోనూ కెప్టెన్‌గా ఉన్నానని, ఆటలంటే తనకు చాలా ఇష్టమని అందుకే ఆరోగ్యంగా ఉన్నానని, మీరు ఆటలను ఆడాలని, ఆరోగ్యంగా ఉండాలని, రాష్ట్రానికి పేరు తీసుకరావాలని ఆయన కోరారు. చదువు ఎంతముఖ్యమో క్రీడలు అంతే ముఖ్యమని అన్నారు. కబడ్డీ క్రీడను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ప్రతీ గ్రామంలో క్రీడలకోసం ఎకరం భూమి కేటాయించి క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేశారని అన్నారు. వావిలాలకు చరిత్ర ఉందని, మన చరిత్రను మనం కాపాడుకోవాలన్నారు. ఈ ప్రాంతంలోని పాలకుర్తి, బమ్మెర, వల్మిడి ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాసరావు, సర్పంచ్ గంటపద్మ భాస్కర్, మహాత్మా హెల్పింగ్‌హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు పి.నవీన్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ అందత్వ నివారణ కోసం కంటివెలుగు

**- ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని**

**- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి13:**

ఈ నెల 18 నుంచి జరిగే కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ అంధత్వ నివారణ కోసం రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో కంటివెలుగు ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, వైద్యరంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఆరోగ్య తెలంగాణ సీఎం కేసీఆర్ లక్ష్యమని, జీవిస్తూ రక్తదానం, మరణిస్తూ నేత్రదానం అనే నినాదంతో సీఎం కేసీఆర్ ముందుకెళుతున్నారని, ఆయన అడుగుజాడల్లో మనమంతా భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివకుమార్, నేత్రవైద్యాధికారి సంజీవరావు, టీఆర్ఎస్‌పార్టీ మండలాధ్యక్షులు ముత్యం బాబు, పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఐద్వ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

గార్ల, జనవరి13 (ప్రభాతవార్త): ముగ్గులతో పండుగ సంప్రదాయాలను గుర్తు చేసుకొనే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శుక్రవారం ఐద్వ, డివైఎఫ్ఐ మండల కమిటి ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయం సమీపంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఐద్వ, డివైఎఫ్ఐ నాయకులతో కలిసి ముగ్గుల పోటీలను ప్రారంభించగా, ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతుల అంద జేసే కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరి ప్రియానాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఇంటిముందు ముగ్గులు ఇంటికి ఎంతో అందాన్ని సంస్కృతి సంప్రదాయాలను గుర్తు చేస్తాయని, ముగ్గులు వేయడం మహిళలకు ఎంతో ఇష్టమని, అధిక కళఅని మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తుందన్నారు. ప్రతియేటా సంక్రాంతి పండుగ సందర్భంగా సంప్రదాయాలను గుర్తు చేసేవిధంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఐద్వ, డివైఎఫ్ఐ మండల కమిటిని వారు అభినందించారు. ప్రథమస్థానం లో అలవాల జ్యోతి, ద్వితీయ స్థానంలో మోడెం కళాంజలి, తృతీయస్థానంలో గన్నేబోయిన సంధ్య, నాల్గవ స్థానంలో మల్లెలశ్రావణి, పాల్గొన్న వారికి కన్సోలేషన్ బహుమతులను ఆమే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని కోరుతు మండల ప్రజలకు మహిళలకు సంక్రాంతి



శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సి తాతా మధుసూధన్‌రావు, మేజర్‌సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, ఐద్వజిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత, మండల అధ్యక్షురాలు అలవాల సత్యవతి, కార్యదర్శి మల్లెలనాగమణి, నాయకులు చింతమౌనిక, తాళ్లపల్లిరమా, లక్ష్మీ, పద్మ, మంజుల, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వంగూరి కొండయ్య, నాయకులు బాదం రాజేష్, పవన్, మాజీనాయకులు శ్రీనివాస్, హరి, యువజనస ఘాల నాయకులు రాజశేఖర్, ప్రశాంత్, షరీఫ్, తదితరులున్నారు.

## నేడు పాడిపశువుల అందాల పోటీలు



నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త

పట్టణంలో సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా నేడు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో పాడిపశువుల అందాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం అందుకు సంబంధించిన వాల్ పోస్టర్ను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిలువేరు కుమారస్వామి, గౌరవ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి, కార్యదర్శి తౌటి వెంకటనారాయణ, డైరెక్టర్లు చిలువేరు వెంకటేశ్వర్లు, మెందు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితున్ని పరామర్శించిన అధికారులు



నల్లబెల్లి, జనవరి 13, ప్రభాతవార్త

శుక్రవారం రోడ్డు ప్రమాదంలో ఎంపిడివో కార్యాలయంలోని టూపిస్టుగా విధులు నిర్వహిస్తున్న గంగాధర్ బాధపడటంతో ఆ బాధితున్ని స్థానిక ఎంపిడివో విజయ్‌కుమార్, ఎంపివో కూచన ప్రకాష్, సిబ్బంది ప రామర్శించి రోడ్డు ప్రమాదం జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# ప్రాణదాతలుగా నిలుస్తున్న రెడ్‌స్టార్ క్లబ్ స్ఫూర్తిదాయకం



గార్ల, జనవరి13 ప్రభాతవార్త): మండల పరిధి పినిరెడ్డిగూడెం అతిచిన్న గ్రామంలో రెడ్‌స్టార్ బ్లెడ్ డోనర్స్ గా ఏర్పడి రాష్ట్రవ్యాప్తంగా సభ్యులు సంస్థ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తాన్ని అందిస్త ప్రాణదాతలు నిలుస్తుండటం గర్వకారణమే కాక సమజానికి స్ఫూర్తిదాయకమని, అందుకు సంస్థ సభ్యులను అభినందించదగిన విషయమని ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియానాయక్, ఎమ్మెల్సి తాతామధు సూదన్,లు అన్నారు. రెడ్‌స్టార్ బ్లెడ్‌డోనర్స్ క్లబ్ 3వ వార్షికోత్సవం సందర్భంగా తలసెమిమియా వ్యధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తాన్ని అందించాలనే లక్ష్యంగా శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి వారు ముఖ్య అతిధులుగా పాల్గొని రక్తదానశిబిరాన్ని, సంస్థ లోగోను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు అన్నిదానాలలో కన్నా ప్రాణాలను నిలిపే రక్తదానం మహాగొప్పదని యువత ప్రతి ఒక్కరు రక్తాన్ని దానం చేయుటకు ముందుకు రావాలని సూచించారు. ఆసుపత్రులలో ప్రాణాపాయ స్థితిలలో ఉన్న వారికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 331మంది రక్తాన్ని అందించి సమాజంలో అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. సంస్థ సభ్యుల ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని యువత రక్తదానంలో భాగస్వాములు కావాలని అన్నారు. అనంతరం సంస్థ వార్షికోత్సవ కేక్ను కట్‌చేసి అభినందించారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, మేజర్‌సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎస్సై బాణోత్ వెంకన్న, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, చింత ఎల్లయ్య, ప్రవేటు వైద్యులు మహేందర్‌రెడ్డి, క్లబ్ కన్వినర్ చింత కొండల్‌రావు, కో-కన్వినర్ వంగూరి ప్రణయ్, సభ్యులు కొండయ్య, మందులఉపేందర్, శ్రీను, చందు, డప్పుశ్రీను, నరేష్, రణదీర్, నరేష్, వెంకటేష్, సాయి, మహేష్, రాంబాబు, సిద్దు, రాజేష్, రమేష్, రాజశేఖర్, సిపిఎం నాయకులు కందునూరి శ్రీనివాస్, ఈశ్వరలింగం, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, టిజెఎస్ రాష్ట్రనాయకులు మురళి తారకరామారావు, భూక్యహరి, తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో నిన్నటి రోజున మరణించిన మద్దూరి మల్లయ్య కుటుంబాన్ని తెరాస సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ స్వయం ప్రభ, సత్తయ్య, సుధాకర్, శ్రీనివాస్ ఉన్నారు.

## సేవలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి



గార్ల, జనవరి13 ప్రభాతవార్త): బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంతులాల్ మహరాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాళోత్ సురేష్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం అధికారికంగా నిర్వహించడమే కాకుండా సెలవుదినంగా ప్రకటించాలని కోరుతు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సేవాలాల్ మహరాజ్ జయంతి ఫిబ్రవరి15న సెలవుదినంగా ప్రకటించాలని కోరారు. హైందవధర్మం గొప్పతనాన్ని విశిష్టతను చాటిచెప్పిన గొప్పవారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు భీముడునాయక్, అర్జున్‌నాయక్, తరుణ్‌నాయక్, అనిల్‌నాయక్, శివనాయక్, మంగిలాల్‌నాయక్, రాందాస నాయక్, రవినాయక్, తదితరులున్నారు.

# భక్తిశ్రద్ధలతో సహస్రనామ కుంకుమార్చన

గార్ల, జనవరి13 ప్రభాతవార్త): మండల కేంద్రంలోని శ్రీభూదేవి, శ్రీదేవి సమేత శ్రీవెంకటేశ్వస్వామి ఆలయంలో శుక్రవారం అమ్మవారలకు మహిళలు, భక్తులు భక్తిశ్రద్దలతో లక్ష్మీసహస్రనామ కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస వ్రత మహోత్సవాలలో భాగ ంగా చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారులకు భక్తిశ్రద్దలతో కుంకుమ పూజలు నిర్వహిండం ఆనవాయితీ. ఆలయ అర్చకులు రామాయణం రామాచార్యులు స్వామి, యాదగిరి స్వామి,లు ఉదయం అమ్మవారికి మంత్రోత్సరణాల నడుమ పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూలమాలలతో ఘనంగా అలంకరించి, అలంకరించిన పూజా మండపంలోకి వేదమంత్రాల మంత్రోత్సరణాలతో వేంచేపుచేసినారు. అత్యధికంగా పాల్గొన్న మహిళా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సామూహిక లక్ష్మీ సహస్రనామం, లక్ష్మీ అష్టోత్తరాలతో భక్తిపరవశంతో కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు స్మరించిన అమ్మవారి నామస్మరణాలతో ఆలయం మారుమ్రోగింది. ఈకార్యక్రమంలో మహిళా భక్తులు పుల్లఖండం కవిత, వేమిశెట్టి కవిత, పబ్బిశెట్టి తరంగిణి, పబ్బిశెట్టి సునిత, మణిమాల, పర్చూరి కనకమ్మ, చందాగాయత్రి, కళ్యాణి, లక్ష్మీ, మాణిక్యం, పుల్లఖండం రమేష్‌బాబు, పుల్లఖండం రాంబాబు,పర్చూరి కుటుంబరావు, వేమిశెట్టి శ్రీనివాస్, పబ్బిశెట్టి రంగారావు, జక్కుల పాండురంగారావు, కనకశేఖరం, తదితరులున్నారు.

**డాక్యుమెంట్ పోయినవి**

బోల్లెపాక బాబన్న W/o యాదగిరి, డాక్యుమెంట్ నెం. 240/10 సంబంధించిన తాటికాయల నుండి ధర్మసాగర్‌కు వెళ్ళుతుండగా డాక్యుమెంట్స్ పోయినవి దొరికిన వారు ఈ క్రింది నెం. సంప్రదించండి.

Cell: 9493669669

# పరకాల వార్త

## తెలంగాణలో అధికారమే లక్ష్యం

### బిజెపి కార్యకర్తలు కృషి చేయాలి

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

*పరకాల, జనవరి 13, ప్రభాతవార్త*



తెలంగాణలో బిజెపి అదికారమే లక్ష్యంగా కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే, ఆలేర్ నియోజకవర్గ ప్రభారి మొలుగూరి బిక్షపతి అన్నారు. శుదక్రవారం భూవనగిరి పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమంలో బిజెపి అఖిల భారత ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ప్రభారీ సునిల్ బన్సల్‌లతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ సునీల్ బన్సాల్ ఉత్తర ప్రదేశ్‌లో బిజెపి పార్టీని రెండు సార్లు అధికారంలోకి తెచ్చారని ఆయన మార్గదర్శనంలో తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త తమకి ఇచ్చిన బాధ్యతలని కృత నిశ్చయంతో పూర్తి చేసి పార్టీ బలోపేతానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ కళాశాలలో సంక్రాంతి వేడుకలు

*పరకాల, జనవరి 13, ప్రభాతవార్త*

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భోగి, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థుల చేత పతంగుల ఎగురవేత, రంగవల్లి హోగిమంటల తదితర కార్యక్రమాలు గనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కే.సంపత్ కుమార్



మాట్లాడుతూ ఈ పండుగలు మన సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతిభింబిస్తాయని నిరంతరము చదువులో ఉన్న విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి ప్రశాంతతకు, సృజనాత్మక శక్తిని వెలికి తీయుటకు దోహదపడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎండి సర్దార్, అద్యాపకులు అరుణశ్రీ, రమాదేవి, హరికృష్ణ, వెంకటరెడ్డి, రవీందర్‌రెడ్డి, తిరుమల, జోష్ణదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ముందు చూపుతోనే రెండో దశ కంటి వెలుగు

### -ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

*పరకాల, జనవరి 13, ప్రభాతవార్త*

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ముందు చూపుతోనే కంటి వెలుగు రెండో దశ కార్యక్రమాన్ని ప్రారంభించారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, అన్నారు. గీసుగొండ మండలం కోనాయిమాకుల రైతువేదికలో కంటి వెలుగు కార్యక్రమంపై ఏర్పాటు చేసిన అవగామన సదస్సులో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనవరి 18 నుంచి జూన్ 30 వరకు జరిగే రెండో దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ఈ నెల 18న ఖమ్మంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం 250 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని తెలిపారు. ప్రపంచంలోనే సామూహిక కంటి వెలుగు కార్యక్రమం దేశంలో మరెక్కడా లేదన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని అందరం కలిసి కట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కంటివెలుగు మొదటి విడుతలో ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఒక ప్రణాళికతో గ్రామాలలో క్యాంపుల నిర్వాహణ చేసేందుకు ఒక ప్రణాళికతో వెళ్లాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. మండల గ్రామ ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజకీయాలు మార్చే ఘనుడు సీఎం కేసిఆర్

*రాయపర్తి, జనవరి 13, ప్రభాతవార్త*

దేశ రాజకీయాలను మార్చే ఘనుడు సీఎం కేసిఆర్ మాత్రమేనని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండలంలోని కిష్టాపురం ఎక్స్ రోడ్డు వీఆర్ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్ అద్యక్షతన మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ ఈ నెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు మండలం నుండి సుమారు 2500 మంది కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సీఎం కేసిఆర్ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు 24గంటల ఉచిత కరెంటు, రైతు బంధు, రైతుభీమా, సాగునీరు, త్రాగునీరు వంటి పతకాలను అన్ని రాష్ట్రాలకు అందించాలనే ఉద్ధేశంతో టిఆర్ఎస్ పార్టీని భారత రాష్ట్ర సమితి బీఆర్ పార్టీగా మార్చారని అన్నారు. సీఎం కేసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం సత్యశ్యామలం అయిందని అన్నారు. మండల



పార్టీ ఇంచార్జి అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్‌చంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ లక్ష్మినారాయణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి.నయీమ్, గబ్బెట బాబు, ఉండాటి సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి.ఉస్మాన్, దొమ్మటి సుభాష్, తోట సుదర్శన్, కుందూరు యాదగిరి రెడ్డి, జిల్లా రైతు బందు డైరెక్టర్ మందాటి సుదర్శన్‌రెడ్డి, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు గారే నర్సయ్య, జాజునాయక్, చెవ్వ కాశినాథం, ముత్తడి సాగర్‌రెడ్డి, గాజులపాటి నర్మదా, పరుపల్లి సుధాకర్‌రెడ్డి, మండల లపార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరమ్ అద్యక్షుడు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యఓఉడు ఐత రామ్‌చందర్, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంబరాల సంక్రాంతి

- ముచ్చటైన మూడు రోజుల పండుగ
- సందడిగా మారిన పల్లెలు
- వాకిళ్లలో రంగవల్లులు
- ఆకట్టుకునే గంగిరెద్దుల విన్యాసాలు
- నేడు భోగి, రేపు మకర సంక్రాంతి

**16న కనుమ**

*పరకాల- ప్రభాతవార్త*

భోగి పండుగ రోజు... భోగి మంటలు వేసి అభ్యంగస్నానం చేశారు. దీనిని విధాయక కృత్యం అంటారు. ఈ స్నానంతో భోగి పీడ వదిలి పోతుందని నమ్మకం. చంటి పిల్లలకు తలంటి స్నానం పోసి, కొత్త దుస్తూలు తొడుగుతారు. మధ్యాహ్నం భోగిపళ్ల పోస్తారు. రేగుపళ్లు, చిల్లర నాణేలు, చెరుకు ముక్కలు, బంతిపూలు కలిపి పిల్లల తల మీద నుంచి దిగ భారపోస్తారు. పల్లెల్లో లోగిల్లు ఆకుపచ్చ తోరణాలలో నిత్యం కళకళలాడాలనే కోరుకోవడమే పండుగ పరమార్థం. పల్లెలు ధాన్యరాశులతో, భోగ భాగ్యాలతో వెల్లి విరియాలనే ఆశలు, ఆకాంక్షలకు వేదిక సంక్రాంతి. నెల మొదలుకాగానే ప్రతి పల్లెను నిద్రలేపి హరినామస్మరణ ఇది. ప్రతి ఇంటీ వాకిట సందడి చేసే సాంప్రదాయం ఇది. ఆ సంప్రదాయం కొనసాగించే వ్యక్తులు హరిదాసులు. నడుముకు చుట్టుకున్న పసుపు వర్ణపు పట్టు వస్త్రాలు నుదుట నిలువుగా చీల్చిన చిరునామం, చేతులకు పూలదండలు, భుజం మీద చిటివీణ, ఒక చేతిలో చిడతలు, కాళ్ల గజ్జెలతో పాటకు లయబద్ధంగా కదిలే అడుగులు... వీరు తమ రాకతో పండుగ కళ తెస్తారు. హరిదాసులకు సేవ చేస్తే మరికి సేవ చేసినట్లంటారు. ఎందుకంటే హరిదాసులు శ్రీమహావిష్ణువైన ఆ హరిదాసులు. అందువల్ల వీరు వస్తే విష్ణు దూతలుగా వచ్చినట్లని భావిస్తారు. సంప్రదాయం రంగనాథస్వామి, పాటపాడుతూ ప్రజలకు హరిబోధ చేయడం హరిదాసుల ఆచారం సంక్రాంతి కాలంలో త్యాగరాజ కీర్తనటుల, రామదాసు కీర్తనలు... ఇలా విష్ణుమూర్తి అవతారాలకు సంబంధించి నవన్నీ గానం చేస్తారు. అలా పాడే సంప్రదాయం తెలుగు నెలల్లో ఆచారంగా వస్తుంది. వీరిని దాసరులు, చాతాడశ్రీవైష్ణవులు అంటారు.

**ఎవరు కాదనరు...**

హరిదాసులు కేవలం ఈ మాసంలో మాత్రమే వస్తారు. వీరికి ఏ ఇంటి వారు లేదనకుండా బిక్ష వేస్తారు. హరిదాసులు తాము ఇంట్లోకి వచ్చేలోపు వెళ్లిపోతారనే భయంతో ముందుగానే పాత్రలో బియ్యం, కూరగాయాలతో వాకిట నిలబడి అతని రాకకోసం ఎదురుచూస్తుంటారు. హరిదాసులు ఇంటి ముందున్న ముగ్గులో ఉన్న గొబ్బెమ్మలకు పక్కగా నిలిచి పాట పాడి ప్రదక్షిణ చేస్తూ సంకీర్తన ఆలపిస్తారు. ఈ నెల రోజుల్లో ప్రతీ ఇల్లు హరిదాసుతో బంధం ఏర్పర్చుకుంటుంది. వేషధారణలో విష్ణుదూతలు నెత్తి మీద తలపాగ చుట్టుకొని దాని మీద సహస్త్ర కమలం ఆకాలంలో ఉంటుంది. రాగితో నిర్మితమైన ఒక పాత్ర ధరిస్తారు. ఆ పాత్రలో బిక్ష వేసేటప్పుడు అందులోని ఖనిజశక్తి మనలోనే రాగద్వేసాలను పోగొడుతుందని ఆధ్యాత్మిక ప్రవచుకులు చెబుతుంటారు. వీరు దీన్ని వైష్ణవాలంకరణ అంటారు. పూర్వ నారదుడు నారాయణ నారాయణ అంటూ నిరంతరం నారాయణ నామస్మరణం చేసినట్లుగా వీరు కూడా హరిలో రంగ మరి అంటూ శ్రీరంగనాథుడ్ని స్మరిస్తారు.

**నామస్మరణ ప్రధానం...**

హరిదాసులు బిక్ష పూర్తయ్యే వరకు పాడినదాన్నే పాడుతుంటారు. అయితే కలియుగంలో నామస్మరణ ప్రధానం అంటారు. ఈ నెల రోజులు సుప్రభాతవేళ చాతాడ వైష్ణవులు, దాసరులు హరినామాన్ని గానం చేస్తూ వారు తరిస్తారు. ఆ గానం కర్ణపేయంగా వినిపించి మనులను తరింపచేస్తారు. జై శ్రీ మద్రమారణ గోవిందో హరి... పండగల్లో సంక్రాంతి పండుగ ప్రత్యేకమైనది పంటలన్ని చేతికొచ్చాక ముచ్చటగా మూడు రోజుఎల పాటు ఈ పండుగను జరుపుకోవడం విశేషం. ఏం పండుగనైనా రెండు రోజేల మరి సంక్రాంతి మూడు రోజులు అందుకే ఇది సరదాల సంబురాల సంక్రాంతి అయ్యింది. చిన్న పెద్ద, పేద ధనికం తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సవాల మద్య జరుపుకుంటారు. మూడు రోజుల మూడు రకాల వంటకాలు ఈ పండుగను జరుపుకున్న మూడు రోజుల సంబరాలే ఈ పండుగ ప్రత్యేకం భోగి సంక్రాంతి, కనుమ పేరుతో మూడు రోజులు సాగే ఈ పండగ పల్లెల్లోగిల్లో ఆనందడోలికలను నింపుతుంది. బతుకు దెరువు కోసం వలస వెళ్లిన పల్లెజనం సంక్రాంతి కోసం సొంత ఊల్లకు తిరిగి రావడంతో పల్లెలన్నీ సందడిగా మారాయి. ఈ నెల 14 భోగి, 15న మకర సంక్రాంతి, 16న కనుమ పండుగ జరుపుకుంటారు. సంక్రాంతి సందర్భంగా ప్రతీ ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు, గొబ్బెమ్మలను మహిళలు తీర్చిదిద్దుతారు. గంగిరెద్దెల ఆటలు, హరిదాసుల కథలు, జంగమదేవరలతో పల్లెలన్నీ పండుగ వాతావరణంలో నిండిపోతాయి.

**భోగిపండుగ.....**

సంక్రాంతి పండుగలో మొదటి రోజు బోగి పండుగ భోగి సందర్భంగా తెల్లవారు జామున మంటలు వేస్తారు. నువ్వుల కట్టేలకు నిప్పంటించి అందరు చుట్టు తిప్పుకుంటారు. అన్ని రకాల కూరగాయాలు కలిపి చేసిన కూర భోగి పండుగ ప్రత్యేక వంటకంగా చేసి ఆరగిస్తారు.

**మకర సంక్రాంతి పండుగ....**

సంక్రమణము అంటే మారడం సూర్యుడు మకరరాశిలోకి మారడం వల్ల మకర సంక్రాంతి అంటారు. మకర సంక్రాంతి రోజున నువ్వులు బెల్లం కలిపి పంచుకుంటారు. మకర సంక్రాంతి రోజున పులగం అనే ప్రత్యేక తీపి వంటకం వండుతారు. నువ్వులు బెల్లం కలిపి అన్నం వండుతారు. ఈ వంటకాన్ని పులగం అని పిలుస్తారు.

**కనుమ పండుగ....**

సంక్రాంతి పర్వదినంలో మూడవ రోజు కనుమ పండుగ జరుపుకుంటారు. కనుమకు మాసహార ప్రత్యేకం. కుటుంబ సభ్యులు బంధుమిత్రులంతా కలిసి విందారగించడం ఆనవాయితి. ఈ రోజు కోడి పందాలు, పల్లెల్లో పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. మొత్తం మీదర మచ్చటైన మూడు రోజుల సంబరాల సంక్రాంతి అందరి జీవితాల్లో సంబరాలను మిగిల్చాలని ఆశిద్దాం.

# ఐడిఓసీ మహిళా ఉద్యోగుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలసు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఐడీఓసీ మహిళా ఉద్యోగుల ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిగా అడీషనల్ కలెక్టర్ జి.సంధ్యారాణి విచ్చేసి విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐడీఓసీ మహిళా ఉద్యోగుల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు శుభాకాంఓలు తెలిపారు. ముగ్గుల పోటీల్లో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారని కొన్ని ముగ్గులు అందరిని ఆలోచింప చేసే విధంగా ఉన్నాయన్నారు.






# టీజేపను బలోపేతం చేయాలి

-క్యాలెండర్‌ను ఆవిష్కరించిన టీజేఏ

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

టీజేఏ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని టిజేఏ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి యాదవరెడ్డి అన్నారు. తెలంగాణ గ్రాడ్యూయేట్స్ అసోసియేషన్ హనుమకొండ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ టిజెఏను సంస్థ గతంగా బలోపేతం చేయడానికి టీజేఏకు పునర్వైభవం తీసుకురా వాలని అన్నారు. అందుకోసం సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని అతి త్వరలో చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కమిటీల పక్షాళన జిల్లా కమిటీల పునరుద్దరణ చేస్తామని అన్నారు. త్వరలోనే ప్రభుత్వ చిఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో టీజేఏ సభను ఏర్పాటు చేస్తామని దీన్ని విజయవంతం చేయాలన్నారు. అన



ంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోటె చిరంజీవి, రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి రవీందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కొలిపాక మదు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కంచర్ల శివ, రమేష్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు సాగర్, జిల్లా నాయకులు, తుపాకుల రవి, అనిల్‌యాదవ్, ప్రేమ్ సాగర్‌రావు, రజనీకాంత్, శివప్రసాద్, ప్రవీణ్, గుంటి సతీష్, సత్యనారాయణ శంకర్, రాజేందర్‌రెడ్డి,రాము పాల్గొన్నారు.

# విద్యుత్ భవన్‌లో డైరి ఆవిష్కరణ

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టు అసోసియేషన్ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమెటెడ్ పట్టణంలోని నక్కలగుట్టలో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా



సీయండి అన్నమనేని గోపాల్‌రావు మాట్లాడుతూ కాంట్రాక్టర్స్ పనులను నాణ్యతతో చేయాలనీ అన్నారు. పనులను కాలనీకి లోబడి పనులను పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టు అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరి ఎస్ పర్వతాలు, కార్యాదర్శి ఎస్‌కే. మజీద్, అధ్యక్షులు ఆర్.శివకుమార్, కరీంనగర్ జిల్లా అద్యక్షులు జవ్వాజి లింగయ్య, కర్ర సత్తిరెడ్డి, యాదగిరి, కే.శ్రీనివాస్, రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు ఉత్తమ బహుమతులు



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 13 ప్రభాతవార్త :

జాతీయస్థాయి యువజన సర్వీసుల జీ20 వారి ఆధ్వర్యంలో యువతలోని కళలను ప్రోత్స హించుటకు వారిలో దాగివున్న కళా ప్రావీణ్య తను, సాంస్కృతిక నైపుణ్యాన్ని వెలికితీయుటకు గాను వివిధస్థాయిలో యువజన ఉత్సవాలు, జి20నిర్వహించడం జరిగింది. అందులో ఆర్ట్స్ కళాశాల నుంచి ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ హాసన్ రజాక్ ఎలక్యుషన్ విభాగంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సౌందర్య రాజన్ చేతుల మీదుగా ప్రథమ బహుమతి స్వీకరించారు. హాసన్ రజాక్‌ని కేయూ వీసీ టి.రమేష్ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రశంసాపత్రంతో అభినందించారు. అదేవిధంగా యూనివర్శిటీ ఆర్‌సెన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య జాతీయస్థాయిలో పాల్గొని విజేతలు అయినటువంటి ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లను ప్రశంసాపత్రాలతో అభినందించారు. జాతీయస్థాయిలో పాల్గొని విజేతలైన వాలంటీర్లు నవీన్, సతీష్ నాయక్, హసన్, రజాక్, విజయలక్ష్మి, పావని, నాగరాజు, మీనా, వెంకటేశ్, కృష్ణ, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, మాదాసి కనకయ్య, జె.చందులాల్, డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## లక్ష్మీత్రిజానికి గుజ్జుల శరత్‌చంద్ర మెమోరియల్ గోల్డ్‌మెడల్ అందచేసిన వీసీ



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 13 ప్రభాతవార్త :

కేయూ బీటెక్ (కంప్యూటర్‌సైన్స్) విద్యార్థిని కనికపాటి లక్ష్మీత్రిజాని కి విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య టి.రమేష్ గుజ్జుల శరత్‌చంద్ర మెమోరియల్ గోల్డ్‌మెడల్‌ను ఆమె తల్లిదండ్రులు కనికపాటి నాగేశ్వరి, విజయభాస్కర్‌రావులకు అందచేశారు. 22వ స్నాతకోత్సవంలో కొన్ని అనివార్య కారణాల వల్ల అందుకోనందున ఈ గోల్డ్ మెడల్‌ను శునరకవారం వీసీ కార్యాలయంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, డీన్ ఇంజనీరింగ్ ఆచార్య టి.శ్రీనివాసులు ఉన్నారు.

## ఆచార్య టి.శ్రీనివాసులు సేవలు మరువలేనివి



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 13 ప్రభాతవార్త :

ఆచార్య టి.శ్రీనివాసులు సేవలు మరువలేనివి అని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. డీన్ ఇంజనీరింగ్‌గా వివిధ కమిటీలలో ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. అదేవిధంగా ఈ మధ్య కాలంలో విశ్వవిద్యాలయ వివిధ జాతీయ సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడంలో కూడా ముఖ్య భూమిక వహించారని కొనియాడారు. ఈ సందర్భంగా రిజిస్ట్రాంర్ ఆచార్య టి.శ్రీనివాస రావు ఉన్నారు.

## దామెర వాసికి డాక్టరేట్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ



దామెర మండల కేంద్రానికి చెందిన సుకినె కిరణ్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కామర్స్ అండ్ బిజెనెస్ మేనేజ్ మెంట్ డిపార్టుమెంట్‌లో పరిధోశన గ్రంథం రచించడం జరిగింది దీనిని పరిశీలించిన ఉస్మానియా యూనివర్సిటి కిరణ్‌కు డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ప్రొఫేషర్ వి.శేఖర్ పర్యవేక్షణలో పరిశోదన జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ఉల్లిగడ్డ దామెర నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయం వరకు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఐ మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

హనుమకొండ జిల్లా సీపీఐ మహిళా సమాఖ్య ఆద్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కే.బిక్షపతి, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంద సదాలక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు మంచాల రమాదేవి, సిపిఐ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## 16న ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

16వ తేది సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఓ ప్రకటనలో తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం నేపత్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదు దారులు కలెక్టర్ కార్యాలయంనకు, అర్జిదారులు ఎవరు రావద్దని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తుగా తెలియజేయనున్నట్లు కలెక్టర్ అట్టి ప్రకటనలో వెల్లడించారు.

## జీఎంపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



రఘునాథపల్లి, జనవరి13 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని పశువుల దావఖాన వద్ద గొర్రెల మేకల పెంపకందారుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం 2023నూతన సంవత్సరం క్యాలెండర్‌ను జనగామ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాలెండర్ గొల్ల కురుమల ఐక్యతకు మంచి సూచిక అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పేర్నే ఉష రవి వెటర్నరి డాక్టర్ అశోక్‌రెడ్డి, జిల్లా డైరెక్టర్ కావటి యాదగిరి, మండల కార్యదర్శి రాజు, మల్ల యాకన్న, మాయ రాములు, మరాఠి జంపయ్య, జనార్దన్, ద్యావర యాకయ్య పాల్గొన్నారు.

# గిడ్డంగుల నిర్మాణ పనులను పరిశీలించిన నాబార్డు బృందం

**నల్లబెల్లి, జనవరి 13, ప్రభాతవార్త**

మండలంలోని మేడపల్లి, గుండ్లపహాడ్, నల్లబెల్లి, అర్వనపల్లి గ్రామాలలో ఇటీవల మంజూరి అయిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వ్యవసాయ గిడ్డంగుల నిర్మాణం పనులను నాబార్డు రాష్ట్ర ప్రతినిధి బృందం శుక్రవారం పరిశీలించారు. అనంతరం పనులు జరుగుతున్న తీరును పిఏసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావును అడిగి తెలుసుకున్నారు. మేడపల్లి, గుండ్లపహాడ్ గ్రామాలలో ఒక్కొక్క గిడ్డంగి నిర్మాణానికి 27లక్షల 60వేల వ్యయంతో 300 మెట్రిక్ టన్నుల సామార్థ్యంగల నిర్మాణం, అర్వనపల్లి గ్రామంలో 500 మెట్రిక్ టన్నుల



సామార్థ్యం గల గిడ్డంగి నిర్మాణం కోసం 37లక్షల 60వేల నిధులను సమకూర్చినట్లు వారు తెలియజేశారు. మండల కేంద్రంలోని నిర్మాణం తలపెట్టిన కార్యాలయ నిర్మాణ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని వారు ఆదేశించారు. మేడపల్లి, గుండ్లపహాడ్ గ్రామాలలో గిడ్డంగుల నిర్మాణ పనులు పూర్తయ్యాయని పనులు సంతృప్తిగా ఉన్నాయన్నారు. మిగతా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు రిటైర్డ్ జనరల్ మేనేజర్ కే.ఐ అరీఫ్, తెలంగాణ కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఏపిఎం బ్రజేష్, డీసీసీబీ ముఖ్య కార్య నిర్వాహణ అదికారి సిహెచ్ చిన్నారావు, ఇంజనీర్, కొంగ మోహన్,స్టాఫ్ అసిస్టెంట్ బీ.అన్నపూర్ణ, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్, వైస్ చైర్మన్ తక్కళ్లపెల్లి మోహన్‌రావు, సీఈవో మొగిలి, డైరెక్టర్, చల్లా యాదగిరి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వార్డు కమిటీల ఏర్పాటుపై సమావేశం

**నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ వార్డు కమిటీల ఏర్పాటుపై టీపీసీసీ పిలుపు మేరకు ఏఐసిసి సభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అధ్యక్షతన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, నర్సంపేట కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ములుకల వినోద్ సాంబయ్యలు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని బూతు వార్డు కమిటీలను ఈ నెల 16వ తేది నుండి రోజుకు ఐదు వార్డుల చొప్పున 24 వార్డులలో బూత్ వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలని వార్డు ఇంచార్జిలకు ముఖ్య కార్యకర్తలకు పిలుని చ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు



సాంబయ్య, మాజీ వార్డు మెంబర్లు పుల్లూరి రవి, గాజుల రమేష్, వడ్డె కుమారస్వామి, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు వెంకన్న పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో క్రీడా పోటీలు ప్రారంభం

**చెన్నారావుపేట, జనవరి 13, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో క్రీడా పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక అమృతండా గ్రామంలో అమృతండా ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి, మాజీ జడ్పిటిసి, మాజీ ఎంపి పిలు జున్నుతుల రాంరెడ్డి, జక్క అశోక్, టిఆర్ఎస్ మండల యువ నాయకులు కంది



కృష్ణచైతన్యలు క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బుర్ర సుదర్శన్‌గౌడ్, బోడ బాలునాయక్, క్రికెట్ అధ్యక్షులు బోడ శ్రీనివాస్, బోడ రవి,గుర్రం రవి, ఉప సర్పంచ్ వీరన్న, దేవ్‌సింగ్, రవి, పాల్గొన్నారు.

**ఉప్పరపల్లిలో..** కాగా మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి కబడ్డీ క్రీడా పోటీలను మాజీ సైనికుడు చింతకింది శివకృష్ణ ప్రారంభించారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌరెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కాసాని రవి, రైతు సమన్వయ సమితి సభ్యుడు మంతూర్తి అన్వేష్, పులిరాజ్‌కుమార్, ఏనుగుతల నరేష్, గుల్లపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల పాలిట పెన్నిధి శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి

**చెన్నారావుపేట, జనవరి 13, ప్రభాతవార్త**

మండలంలోని లింగగిరి గ్రామంలో ఉన్నటువంటి శ్రీలక్ష్మీనర్సింహస్వామి భక్తుల పాలిట పెన్నిధిగా నిలిచారు. అంతేగాక ఆపదలో ఉన్నవారికి నెలవై ఉండి కొలిచిన వారికి కొంగు బంగారంగా ఉంటూ స్వామి ఈ ప్రాంతంలో దేదీప్యమానంగా వెలుగొందుతున్నాడు. గ్రామంలో పెద్ద గుట్టలో ఉన్నటువంటి లక్ష్మిచెన్న కేశవ స్వామి, కొద్ది కాలానికే చిన్నగుట్టలో నెలిచాడన్నారు. గుట్టపైన్నే స్వామివారి పాదాలు, కోనేరు నేటికి దర్శనం ఇస్తుంటాయి.

**నేటి నుండి జాతర ప్రారంభం.** కాగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో నేటి నుండి శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి జాతర కొనసాగుతుంది. డిసెంబర్ 15 మార్గశిర మాసం నుండి జనవరి 16 కృష్ణమాసం వరకు ఇక్కడ ప్రత్యేక పూజలు జరుగనున్నాయి. ఇందులో భాగంగానే తొలి రోజు భోగిపండుగ సందర్భంగా చెన్నకేశవస్వామితో పాటు ఆయన సతీమణులైన శ్రీదేవి, భూదేవిలకు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు పట్టువస్త్రాలు సమర్పించి వైభవంగా గోదాదేవి కళ్యాణం చేపడుతారు. ఇందుకు స్థానిక ఆలయ అర్చకుడు సముద్రాల సుదర్శణ చార్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు కొనసాగుతాయి.

**15న తరలిరానున్న భక్తులు..** సంక్రాంతి పర్వదినం అయిన ఈ నెల 15న జాతర వైభవంగా జరుగనుంది. ఇందుకోసం లింగగిరి పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి చెన్నారావుపేట, నెక్కొండ, నర్సంపేట, గూడూరు తదితర మండలాలతో పాటు ఇతర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోనున్నారు. స్వామివారికి దూప దీప నైవేద్యాలు సమర్పించి గుట్ట ముందు ఉన్నటువంటి చెట్టువద్ద కానుకలు చెల్లించనున్నారు. పాడివంటలు, కుటుంబ సభ్యులతో చల్లంగా ఉండాలంటూ ప్రజలు మొక్కులు చెల్లించనున్నారు.

**ఆలయ ప్రధాన దొడ్డ మోహన్‌రావు....** కాగా గతంలో చిన్న గుట్టలోని స్వరంగంలో ఉన్న స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు ఇదే క్రమంలో ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు గ్రామ ప్రధాత దొడ్డ మోహన్‌రావు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. గుట్టపై ఆలయాన్ని నిర్మించడమే కాక భక్తుల సౌకర్యార్థం ఎన్నో వసతులు అందుబాటులోకి తీసుకొచ్చారు. కోట్లాది రూపాయలు వెచ్చించి భక్తులకు గ్రామాభివృద్ధికి వెచ్చించారు. మోహన్‌రావు కృషి మూలంగానే ఆలయం అభివృద్ధి జరిగిందని భక్తులు పేర్కొంటున్నారు. ఆయన సేవలు, చేసిన

**నేటి నుండి జాతర ప్రారంభం**
**భక్తుల సౌకర్యార్థం మెరుగైన వసతులు**
**జాతరలో పటిష్ట పోలీసు బందోబస్తు**

సహకారం ఎప్పటికి మరిచిపోలేమంటున్నారు.

**జాతర మెరుగైన వసతులు.. సర్పంచ్ భాస్కర్** కాగా పలు ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం జాతరలో తగిన ఏర్పాట్లు చేసినట్లు గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్ పేర్కొన్నారు. ఆ ప్రాంతాన్ని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించగా చెత్తాచెదారాన్ని తొలగించి గుంతలు పూడ్చి వేసి నీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆలయ అభివృద్ధి కమిటి, గ్రామ పంచాయతీ సమన్వయంతో తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

**పోలీసుల పటిష్ట బందోబస్తు... ఎస్ఐ మహేందర్** జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తోట మహేందర్ తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో పేరుగాంచిన ఈ జాతర విజయవంతానికి నర్సంపేట ఏసీపీ నెక్కొండ సీఐ ఇద్దరు ఎస్ఐలతో పాటు 30మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. సిబ్బంది జాతరలోనే ప్రహార కాస్తారన్నారు. ఇందుకు భక్తులు కూడా సహకరించి జాతరను విజయవంతం చేయాలన్నారు.




## మాంటిసోరిలో బాలికలకు ముగ్గుల పోటీలు




**నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త**

పట్టణంలని మాంటిస్సోరి పాఠశాలలో ముగ్గుల పోటీ నిర్వహించినట్లు పాఠశాల చైర్మన్ ఎర్ర జగన్మోహన్‌రెడ్డి ఊర్మిళ పేర్కొన్నారు. గురువారం ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ వార్డు కౌన్సిలర్, పెండెం లక్ష్మీరామానంద్, బ్రహ్మకుమారీస్ అక్కయ్య వాణి పాల్గొని బమమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోకా లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త**

గోకా లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి, ముగ్గుల పోటీలు నిర్వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న గౌరవ గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్, జడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న పాల్గొన్నారు. గోకా వారి కుటుంబ సబ్యులు గత తొమ్మిది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలకు నేడు నర్సంపేట మినీ స్టేడియం వైదికైంది. ఈ సందర్బంగా గోక ట్రస్ట్ జనరల్ సెక్రటరి వినోద్‌కుమార్ మాట్లాడుతూ వారి మాతృమూర్తి లీలావతి జ్ఞాపకార్థం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో స్థిరపడినప్పటికి స్వస్థలం నర్సంపేటలో ప్రతి ఏటా ఉత్సాహంతో స్థానిక ప్రజలతో కలిసి గోకా ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రథమ, ద్వితీ, తృతీయ, ప్రోత్సాహక బమమతులు ఈ కార్యక్రమానికి విచ్చేసినస ముఖ్య అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు, పలు పార్టీలకు చెందిన నాయకులు ఇతర ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

## గురిజాల మున్నూరుకాపు కార్యవర్గం ఎన్నిక



**నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త**

గురిజాల మున్నూరుకాపు యువజన సంఘం అధ్యక్ష కమిటి, కార్యవర్గంను 6వ మహాసభ సమావేశం నందు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మెట్టు రమేష్, ఉపాధ్యక్షులుగా బండారి రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా నామాల రమేష్, కార్యదర్శిగా తోట శంకర్, డైరెక్టర్లుగా గడ్డం శ్రీను, నీలం వెంకటేశ్వర్లు, బర్ల కుమారస్వామి, గోలి రవీందర్, కొత్త సాయి, మెట్టు గణేషన, నామాల వెంకన్న, బండారి రాజు, సలహా కమిటీ బండారి చందర్‌రావు, గజ్జి రాజు, నామాల మోహన్, కందుల రమేష్, గద్దం వెంకటేశ్వర్లు, ఎడ్ల రాకేష్‌లను ఎన్నుకున్నారు.

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలి

**జాగృతి కవితక్క ఆదేశం మేరకు ముగ్గుల పోటీ**

**ములుగు జిల్లా అధ్యక్షులు డా. పోరిక రవీందర్**



ములుగు, జనవరి 13, ప్రభాతవార్త : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని తెలంగాణ జాగృతి ములుగు జిల్లా అధ్యక్షులు డా. పోరిక రవీందర్ అన్నారు. జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఆదేశం మేరకు ముగ్గుల పోటీని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవితక్క ఆదేశం మేరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణించాలని కోరారు. తెలంగాణ ఆడపడుచులకు ఎంతో ఇష్టమైన బతుకమ్మ పండుగను విశ్వ వ్యాప్తం చేసిన ఘనత కవితక్కకే చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా తెలంగాణ జాగృతి కార్యకర్తలు ఉంటారని ఆయన తెలిపారు. సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన వివరించారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు మరియు ములుగు జిల్లా ప్రజలకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కాగా ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు నగదు బహుమతి అందజేశారు. మొదటి బహుమతి సబావట్ శిరీష (ములుగు) రూ. 5 వేలు, రెండవ బహుమతి ఇంచర్ల అఖిల (లక్ష్మీదేవి పేట) రూ. 3 వేలు, మూడవ బహుమతి రాధిక (హన్మకొండ) రూ. 2 వేలు బహుమతి గెలుపొందారు. అలాగే ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు టిఫిన్ బాక్సులు ప్రోత్సాహకంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా జాగృతి అధ్యక్షురాలు వాంకుడోతు జ్యోతి, ములుగు జిల్లా అధికార ప్రతినిధి అంతటి రాము, మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ, మీడియా ఇంచార్జీ నాజర్ ఖాన్, సరస్వతమ్మ, కిరణ్, రమేష్, అనూష, స్వరూప, శ్రీలేఖ, శృతి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సిఎం కేసిఆర్ సభ ఏర్పాట్లకు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్



ములుగు, జనవరి 13, ప్రభాతవార్త : ఖమ్మం జిల్లాలో ఈ నెల 18 న సిఎం కేసిఆర్ సభ ఉన్నందున ఏర్పాట్లకు ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌ల పర్యవేక్షణలో ములుగు జిల్లా టిఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి హరీష్ రావు నేతృత్వంలో జరిగిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న వారిలో ములుగు జిల్లా నుండి ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, టిఆర్ఎస్ నాయకులు ముదుతనపల్లి మోహన్, కూనూరు మహేశ్ గౌడ్, బల్గూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రెండోసారి జాతీయ స్థాయికి ఎంపికైనా

**జవహర్‌నగర్ మోడల్ స్కూల్ సైన్స్ ప్రాజెక్టు**



వెంకటాపూర్, జనవరి 13, ప్రభాతవార్త : తెలంగాణ మోడల్ స్కూల్ జవహర్ నగర్‌కు చెందిన సైన్స్ ప్రాజెక్టు ఇన్స్‌పైర్ రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొంది ఢిల్లీలో జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. ఇటీవల నిర్మల్ జిల్లాలో సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి ఇన్స్‌పైర్ సైన్స్ ప్రాజెక్టు ఎగ్జిబిషన్ లో తెలంగాణ రాష్ట్రం నుంచి 33 జిల్లాల నుంచి ఎగ్జిబిట్లు పాల్గొనడం జరిగింది. జవహర్ నగర్ మోడల్ స్కూల్ జవహర్ నగర్ కు చెందిన ఎండీ. ఆఫ్రీన్ గైడ్ టీచర్ జి. కుమార్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. బోరు బావి ప్రమాదాలను నియత్రించే ప్రాజెక్టు ఎంతో ఆసక్తిగా ఉండటం, బోరు బావిలో ఎవరైనా పడినా కేవలం 6 ఫీట్ల వద్దనే ఆగిపోయే విధంగా ప్రాజెక్టును తయారు చేయడం జరిగింది. ఈ పరికరాన్ని మెరుగులు దిద్దడం కోసం ఐఐటి హైదరాబాద్ వారు వీరిని ఆహ్వానించడం జరిగింది. కాగా ఎంపికైనా వారిని పాఠశాల ప్రిన్సిపాల్ తాబేటి కరుణాకర్, ఎస్.ఎం.సి చైర్మన్ బేతి సతీష్‌లు అభినందించారు.

# గట్టమ్మ దేవాలయం ములుగు పంచాయతిలో కలపాలి

**ఆదివాసీ నాయకపోడ్ జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్**



ములుగు, జనవరి 13, ప్రభాతవార్త : గట్టమ్మ దేవాలన్ని ములుగు గ్రామ పంచాయతీ లో కలపాలని కోరుతూ ఆదివాసీ నాయకపోడు ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో సర్పంచ్ బండారి నిర్మలకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు నుండి మా తాతల తరాల నుండి నేటి వరకు నిత్య పూజలు ఆదివాసీ నాయకపోడు చేస్తుందని ఆయన తెలిపారు. గట్టమ్మ తల్లి ఆలయం అభివృద్ధికి నోచుకోకుండా ఉందని అన్నారు. ములుగు గ్రామ సర్పంచ్ తక్షణమే గ్రామ సభలో తీర్మాణం ప్రవేశపెట్టి గట్టమ్మ దేవాలయాన్ని ములుగు గ్రామపంచాయతీలో కలుపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆదివాసి నాయకపోడు గట్టమ్మ పూజారి కొత్త సదయ్య, అరిగెల సమ్మయ్య, ఆకుల పుల్లయ్య, ఆకుల రఘు, కొత్త రమేష్, చిర్ర మహేష్, మండవ నరేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

### రేగ కాంతారావును కలిసిన మానేశ్వర్ రావు

**ములుగు బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ కై వినతి**



ములుగు, జనవరి 13, ప్రభాతవార్త : ఆదివాసీ గిరిజనుడు, పీఆర్టీయుటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాయం మానేశ్వర్ రావు బిఆర్ఎస్ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగ కాంతారావును శుక్రవారం మణుగూరులోని ఆయన నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల గుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ములుగు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే టికెట్ తాను ఆశిస్తున్నట్లు తెలియజేశారు. సుదీర్ఘ కాలంగా ములుగు ప్రాంతంలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నానని, నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజలకు సేవాలందిస్తున్నానని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను కీలకంగా ఉద్యమించానని, సకల జనుల సమ్మె, తెలంగాణ ధూం ధాం వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నానని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో కేసిఆర్ పిలుపు మేరకు ప్రతి కార్యక్రమంలో ఉద్యమ స్ఫూర్తితో ఎన్నో పోరాటాలు చేశానని ఆయన వివరించారు. రాష్ట్రం ఏర్పాటు జరిగాక సిఎం కేసిఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ గా మార్చేందుకు సిఎం కేసిఆర్ చేపట్టే అభివృద్ధిలో ములుగు నియోజకవర్గంలో తాను పాలుపంచుకుంటానని ఆయన తెలిపారు. ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు టిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలుపొంది ప్రజా సేవలో పునరంకితమవుతానని ఆయన వివరించారు. ఎమ్మెల్యే టికెట్ ఇప్పించడంలో తమరు చొరవ చూపాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగ కాంతారావు ను మానేశ్వర్ రావు కోరారు. ఈ విషయం పై ఎమ్మెల్యే రేగ కాంతారావు సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ తన సహకారం ఉంటుందని తెలిపారు. అయితే ఏదీ ఏమైనా ఆశించడంలో తప్పులేదని, తుది నిర్ణయం పార్టీ అధిష్టానిదేనని పార్టీ కట్టు నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఆయన పేర్కొన్నారు.

### బిజెపి ఆధ్వర్యంలో పాపయ్యపల్లెలో ముగ్గుల పోటీలు



వెంకటాపూర్, జనవరి 13, ప్రభాతవార్త : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలం లోని పాపయ్యపల్లెలో బిజెపి బూత్ కమిటీ అధ్యక్షుడు ప్రేమ్ సింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో మొదటి బహుమతి ఇజిగిరి కల్పన, ద్వితీయ బహుమతి నాలికే అంజలి, తృతీయ బహుమతి ధరంసోత్ భాను శ్రీలు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, వెంకటాపూర్ మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్, పాపయ్యపల్లె బిజెపి నాయకులు బోడ నరేష్, ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజు, కాసర్ల సురేష్ , సతీష్, సర్పంచ్ మండల భాగ్యలక్ష్మీ, ఎంపీటీసీ గోపు స్వప్న వాసుదేవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వరం సింగ్‌లు హాజరయ్యారు.

# కేసిఆర్ పాలనలో ఆలయాలకు మహార్దశ

**మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు**

**హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు**



**భీమదేవర పల్లి ప్రభాతవార్త జనవరి 13:**
కొత్తకొండ వీరభద్రుని ఆశిస్సులతో కెసిఆర్ పాలనలో ఆలయాలకు మహార్ధశ వచ్చిందని రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు. హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబులు అన్నారు. శుక్రవారం కొత్తకొండ వీరభద్రున్ని దర్శించున్న అనంతరం వారు మాట్లాడుతూ వీంభద్రుని ఆశిస్సులతో రాష్ట్ర ప్రజలు సు:ఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనేశ్వరి పీఠాదిపతి కమలానంద భారతి, జడ్పి చైర్మన్ సుధీర్ కుమార్, ఎంపిపి జక్కుల అనిత రమేష్, జట్పిటిసి వంగ రవి, ఆలయ ఈవో కిషన్ రావు, ఆలయ కమిటి చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, స్థానిక సర్పంచులు దూడల ప్రమీల సంపత్, ఎంపిటిసి యాటపోలు రాజమణి శ్రీనివాస్, కాసం రమేష్, దార్న శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ పర్యటన



**ఖిల్లా వరంగల్, జనవరి 13, ప్రభాతవార్త:**
బహుజన సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శుక్రవారం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజక వర్గంలోని పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం హన్మకొండ జిల్లా ఐనవోలు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని సందర్శించి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంద శ్యాం, శనిగరపు రాజు, వెంకటస్వామి, సదానందం, మల్లికార్జున్, జన్ను భరత్, సోమలక్ష్మి, ఐనాల కార్తిక్, జన్ను అనిల్, లోకేష్, సిరిమెల్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ జాతర ఏర్పాట్లను పరిశీలించిన సిఎఫ్ వో సునితారాణి

**భీమదేవర పల్లి ప్రభాతవార్త జనవరి 13:**
తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన కొత్తకొండ వీరభద్రుని జాతర ఏర్పాట్లను సిఎఫ్ వో సునితారాణి ఏర్పాట్లను పరిశీలించారు. సంక్రాంతి పర్వదినాన ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించే ఏర్పాట్లను ఆలయ ఈవో కిషన్ రావు, ఆలయ కమిటి చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామిలను అడిగి తెలుసు కున్నారు. ప్రతి సంవత్సరం వీరబద్రుని ఆలయన దినదనాభివృద్ధి చేందుతుందని వీరభద్రుని దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకొవాలని సూచించారు.



## వాటర్ బాటిల్లు పంపిణీ



**భీమదేవర పల్లి ప్రభాతవార్త జనవరి 13:**
తెలంగాణ రాష్ట్రంలో ప్రనిద్దిగాంచిన కొత్తకొండ వీరభద్రుని జాతరకు విచ్చేస్తున్న బక్తులకు ఆచార్య జయశంకర్ సేవా సమితి ఆద్వర్యంలో వాటర్ బాటిల్లు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ కందుకూరి జగధీశ్వర్ మాట్లాడుతూ వీరభద్ర సంధర్శనకు వచ్చిన భక్తులకు సేమారు మూడు లక్షల వరకు వాటర్ బాటిల్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సబ్యులు లక్కుంట్ల శ్రీనివాస్, నాగిరెడ్డి విజయ్‌పాల్ రెడ్డి, రాయకుంట్ల అనిల్, గొల్లపల్లి వీరాచారి, మాచవరపు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ బహిరంగ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి



**కమలాపూర్ ప్రభాతవార్త జనవరి 13:**
ఈ నెల 18న ఖమ్మం జిల్లాలో జరగనున్న రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు కెసిఆర్ బారీ బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా యంత్రాంగంతో పాటు జిల్లా బిఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం సంధర్శించారు. ఈ సందర్బంగా కౌశక్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల ధృష్ట్యా ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన జిల్లా పర్యటనతో పాటు భారీ బహిరంగ సభను రాష్ట్ర ప్రజలు అభిమానులు నాయకులు కార్యకర్తలు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఇంటింటికి ఆరె సంక్షేమ సంఘం క్యాలండర్ పంపిణీ

**ఆరెకుల జిల్లా అధ్యక్షుడు హింగే శివాజీ**



**ఎల్కతుర్తి ప్రబాతవార్త జనవరి 13:**
మండలంలో ఉంటున్న ఆరె కులస్తులకు ప్రతి ఇంటికి ఆరె సంక్షేమ సంఘం క్యాలండర్ పంపిణీ చేయడం జరుగుతుందని ఆరెకుల జిల్లా అధ్యక్షుడు హింగే శివాజి అన్నారు. శుక్రవారం ఆరెకుల మండల అధ్యక్షుడు కుడితాడి రాజు ఆద్వర్యంలో మండలంలోని చింతల పల్లి, దామెర, సూరారం, గ్రామాల్లో క్యాలండర్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ క్యాలండర్ లాంటి ఆవిసన్కరనలతో కులం బందువుల మద్య సంభందాలు బలపడుతాయని అన్నారు, ఈ కార్య్నకమంలో పేర్వాల లింగమూర్తి, సుకినే సుధాకర్, లోనె దీపక్ జి, తుమ్మనపల్లి రాజేశ్వర్ రావు, అంబీరు శ్రీనివాస్, సోలంకి రాజేశ్వర్ రావు, చింతల పల్లి సర్పంచ్ కుడితాడి రాజు, ఆరెపల్లి సర్పంచ్ బూర్గుల రామారావు, సూరారం గ్రామ అధ్యక్షుడు హిగే రవి, ఆరెపల్లి గ్రామ అధ్యక్షులు ఫిరోజి తదితరులు పాల్గొన్నారు.

## జన్యులోపంతో భాదపడుతున్న ఇద్దరు నిరుపేద పిల్లలు



**ఎల్కతుర్తి ప్రబాతవార్త జనవరి 13:**
మండలంలోని పెంచికల పేట జగన్నాధ పూర్ గ్రామానికి చెందిన ఉప్పుల సంధ్యారాణి విశ్వం అనే దంపతులకు జన్మించిన మొదటి పాప(3) సంవత్సరాలు, రెండవ కాన్పులో పుట్టిన బాబు కూడా జన్యులోపంతో ఉండడం వారి కుటుంబానకి శాపంగా మారింది. మొదటి పాపకే అప్పులు చేసి వైద్యం అందించినా ఇప్పటికి కదలలేని పరిస్థితిలో ఉండగా రెండవ పాప అలాగే కదలలేని పరిస్థితి రావడం దురకుష్టకరం అని ఆ కుటుంబం శోక సంద్రంలో మునిగి పోయారు. ఇప్పటికే ఐదు లక్షల వరకు ఖర్చులు అయ్యాయని ఇకనూ ఖర్చు చేసే సరిస్థితిలో తాము లేమని ఆరోగ్య రీత్యా పిల్లలకు 8 ఇంజక్షన్లు ఇవ్వాలని, ఒక్కో ఇంజక్షన్‌కు వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం లక్షా మప్పైవేల వరకు ఉంటుందని ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. పిల్లల పనిస్థితితో మానసికంగా కృంగిపోవడంతో పాటు ఆర్ధికంగా నలిగి పోవాల్సి వస్తుంది. దయగల వారు తమ పిల్లను అక్కున చేర్చుకుని వైద్య పరీక్షలకోసం ఆర్ధిక సహాయం 9652026750, 6302852414 నంబర్లకు అందించాలని ప్రాదేయ పడుతున్నారు.

## గోపాల్‌పూర్ గ్రామంలో కాంగ్రెస్ కిసాన్ కమిటి ఎన్నిక



**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 13:**
మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తిరుపతి ఆద్వర్యంలో కాంగ్రెస్ కిసాన్, గ్రామ కమిటీలను ఎన్నురున్నారు. గ్రామశాఖ అధ్యక్షులుగా తాళ్ల తిరుపతి, ఉపాద్యాక్షులుగా పోగుల హైజాక్, కార్యదర్శిగా సోనుబోయిన శివకుమార్, ఎన్నిక కాగా, గ్రామ శాఖ కిసాన్ కమిటి అధ్యక్షుడిగా బోయిన పల్లి రత్నాకర్, ఉపాద్యాక్షులుగా కోదాటి ఉపెందర్ రావు, యూత్ అధ్యక్షులుగా పోగుల స్టాలిన్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా గడ్డం వెంకటేశ్వర్లు, మున్నీర్ కర్రె మహెందర్, రాధమ్మ, సోనీ, తదితరులు పాల్గొన్నారు.

## దామెర కార్యదర్శికి అరుదైన గౌరవం

**ఎల్కతుర్తి ప్రబాతవార్త జనవరి 13:**



మండలంలోని దామెర గ్రామంలో గ్రామ కార్యదర్శిగా విదులు నిర్వహిస్తున్న గబ్బెట స్వామికి అరుదైప గౌరవం దక్కింది. స్వామి గ్రామ పెక్రెటరీగా విదులు నిర్వహిస్తున్న క్రమంలో మార్త అనే అనాధ వృద్ద మహిళకు ఇందిరా నగర్‌లో కాజీపేట ఎసిపి శ్రీనివాస్ చేరదీసి ఉండడానికి ఇంటిని నిర్మించిన కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి స్వామి స్థానిక గ్రామ ప్రజల మహిళల సహాకారంతో తనవంతు ఆర్ధిక సహాయం అందివ్వడం వలన సెంట్రల్ జోన్ ఎసిపి అశోక్ కుమార్‌ను ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి సత్కరించి అభినందించారు.

## పట్టాలపై గర్తు తెలియని శవం లభ్యం

**కమలాపూర్ ప్రభాతవార్త జనవరి 13:**
కమలాపూర్ మండలం ఉప్పల్ రైల్వే స్టేసన్ శివారులోని పట్టాలపై గుర్తు తెలియని సమారు మప్పై సంవత్సరాల యువకుని శవం లభ్యం అయినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం ఉప్పల్ జమ్మికుంట రైల్వేస్టేషన్ మద్యలో మడిపెల్లి గ్రామం దగ్గరలో ఏదో రైలునుండి పడి మృతి చెంది ఉంటాడని ఎరుపు రంగు టీ షర్ట్, క్రీమ్ కలర్ ప్యాంట్, బ్లూ కలర్ స్వెటర్ దరించి ఉన్నాడని నలుపు తెలుపు రంగు వెంట్రుకలు చామ ఛాయ కలరన కలిగి ఉన్నాడని మృతుని దగ్గర ఎలాంటి గుర్తింపు కార్డులు లేవని తెలిపారు. ఆచూకి తెలిసిన వారు 9949304574, 9440700039పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# ఘనంగా సద్గురు శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాల ముగింపు

**-త్యాగరాజ కీర్తనలతో అలరించిన విద్వాంసులు**

**-పండిత, సంగీత విద్వాంసులను సన్మానించిన తూర్పు ఎమ్మెల్యే**



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఎన్ఎన్ ట్రస్ట్ చైర్మన్ వాణి సౌజన్యంతో ఓరుగల్లులో కన్నుల పండుగగా శ్రీ త్యాగరాజ స్వామి వారి కీర్తనలతో 176వ ఆరధనోత్సవములు మూడు రోజులలో భాగంగా శుక్రవారం వైభవంగా ముగిశాయి. చివరి రోజు రాధాకృష్ణ గార్డెన్‌లో సంగీత విద్వాంసులు వారి బృందంచే మధురమైన త్యాగరాజస్వామి వారి నగర సంకీర్తనలను ప్రజలువింటూ భక్తి పారవశ్యంతో మునిగి తేలడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి ఉత్సవాలను నిర్వహించడం తమ పూర్వ జన్మ సుకృతం అని తన తండ్రి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ మహత్తర కార్యం జరిగనందుకు ఎంతో ఆనందంగా ఉందని ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రోత్సహించిన శ్రీ భద్రకాళి దేవస్థాన ప్రధాన అర్చకులు శేషును అభినందిస్తూ అలాగే ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన గన్నవరం శ్రీ భువనేశ్వరి పీఠాధీశ్వరులు శ్రీశ్రీ కమలానంద భారతి స్వామితో కలిసి వేద పండితుల నడుమ ఎమ్మెల్యే నరేందర్ రామ మంత్ర సర్వస్వ యాగం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు విచ్చేసిన సంగీత విద్వాంసులకు పండితులకు వారి బృందానికి అలాగే కళాకారులకు, గాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ భద్రకాళి ఆలయ ప్రధాన అర్చకులు శేషు మాట్లాడుతూ ఎంతో సహృదయంతో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తండ్రి పేరుతో నెలకొల్పిన ఎన్ ఎన్ ట్రస్ట్ సౌజన్యంతో మన భారత దేశ సంస్కృతిని సాంప్రదాయాలను గౌరవిస్తూ ఆధ్యాత్మికతను పెంపొందించేలా తెలంగాణ రాష్ట్రంలోనే ఇంత గొప్ప కార్యక్రమాన్ని దానగుణంతో, ధైర్యంతో ముందుకు వచ్చి సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు నిర్వహించినందుకు అభినందనలు తెలియజేస్తూ ఇలాగే వారి సౌజన్యంతో ప్రతిసారి ఈ ఆరాధనోత్సవాలు నిర్వహించాలని ఎమ్మెల్యేను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి. ప్రావీణ్య, కాకతీయ యూనివర్సిటీ వీసీ తాడికొండ రమేష్, కార్పోరేటర్లు దిడ్డి కుమారస్వామి, ముష్కమల్ల అరుణ సుధాకర్, గుండేటి నరేందర్, అనిల్ సునీల్ గోరంట్ల మనోహర్, దుబ్బ శ్రీనివాస్, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం అధ్యక్షునికి కలెక్టర్‌చే సన్మానం



**ఎల్కతుర్తి ప్రబాతవార్త జనవరి 13:**
మండలంలోని గోపాల్‌పూర్‌కు గ్రామంలోని గోపాల్‌పూర్ సేవా సహకార సంఘం అధ్యక్షులు గుజ్జా శ్యాం సుందర్‌కు హనకమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు చేతుల మీదుగా వడ్ల కమీషన్ చెక్‌ను అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సంధర్బంగా శ్యామ్ సుదర్ మాట్లాడుతూ 2021,22వ సంవత్సరానికి సంబందించిన వడ్ల కమీషన్ 64.4940రూపాయల చెక్‌ను తీసుకన్నట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న గోపాల్‌పూర్ రైతులు సంఘసభ్యులు అభినందలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరి చిదురాల రాజమొగిళి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యసేవలతో పాటు క్రీడలలోనూ ముందంజ



**పోచమ్మమైదాన్, జనవరి 13, ప్రభాతవార్త**
వరంగల్ హాస్పటల్స్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ 1 జనవరి 2023 నుంచి 13 వరకు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగిన వరంగల్ హాస్పటల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌లో 16 హాస్పటల్స్ జట్లు పాల్గొన్నాయి. శుక్రవారం అజరా హాస్పటల్స్ వర్సెస్ శ్రీ లలిత హాస్పటల్ మధ్య ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా జరగగా ఈ మ్యాచ్‌లో అజరా హాస్పటల్స్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ శ్రవణ్, తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అజరా జట్టుకు విజేత ట్రోఫీని అందించడం జరిగింది. ఈ సందర్భంగా అజరా హాస్పటల్స్ జట్టుకు పలువురు ప్రముఖులు డాక్టర్లు అభినందనలు తెలిపారు.

# రిటైర్డ్ పోలీస్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**మామునూర్ ప్రభాతవార్త జనవరి 13:**
ఖిలావరంగల్ మండలం మామునూర్ నాలుగవ బెటాలియన్ క్యాంపు కార్యాలయంలో రిటైర్డ్ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2న23 నూతన సంవత్సర క్యాలండర్‌ను నాటుగవ పటాలం కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు ఈ సంధర్బంగా రిటైర్డ్ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉధ్యోస్తులు కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డిని సన్మానంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రిటైర్డ్ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉధ్యోస్తులు తమ సమస్యలు కమాండెంట్ దృష్టికి తీసుకెల్లారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ డి.నరేందర్ రెడ్డి, పి.జయరాం, ఎస్.రాంబాబు, బెటాలియన్ వెల్ఫేర్ అధికారి చంద్రన్న, ఎర్ఎస్ఐ నాగరాజు, బెటాలియన్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమయ్య, రిటైర్డ్ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్,సత్తయ్య, జనరల్ సెక్రటరి ఇనుగాల జోగిరెడ్డి, ట్రెజరర్ కత్తి సమ్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరి ఎండి.సర్వర్, జాయింట్ సెక్రెటరి ఎండి.నూరుద్దీన్, సభ్యులు కుమార స్వామి, క్లర్క్ నాగరాజు, బెటాలియన్ అధికారులు సబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## విలీన గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**పర్కాల ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి**



**మామునూర్ ప్రభాతవార్త జనవరి 13o**
గ్రేటర్ వరంగల్ మహానగరంలో కలిసిన విలీన గ్రామాల్లో అభివృద్ది వేగవంతం చేయాలని పర్కాల ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి శుక్రవారం 15,16,17 డివిజన్ల అదికారులతో ముఖ్య నాయకులతో కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్లలో పురోగతిలో ఉన్న పనులను వేగవంత చేస్తూ ఇంకనూ ప్రారంభం కాని పనులను టెండర్ ప్రక్రియ మొదలు పెట్లాలని అన్నారు. శానిటేషన్, మంచినీటి సమస్యలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రేటర్ వరంగల్ మహానగరం గ్రాండ్ స్వాగత తోరణాలను పూర్తి స్థాయిలో పనులు చేపట్టాలని అన్నారు. రెడ్డిపాలెంలో సెంట్రల్ లైటింగ్ సిస్టంతో పాటు వేసవిలో మంచి నీటి ఎద్దడి తలెత్తకుండా మందస్తు చర్యలు చేపట్టాలని స్థానిక కార్పోరేటర్లు డివిజన్లలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం మార్గాలు వెతకాలని సూచించారు. ఈ సమావేశంలో కార్పోరేటర్లు ఆకుల పల్లి మనోహర్, సంకరి మనీషా శివ, గద్దె బాబు, డిఈలు సంజయ్, రవి కిరణ్, ఎఈలు కృష్ణమూర్తి, సంతోష్, అదనపు సిటి ప్లానర్ బషీర్, ఎంహెచ్‌వోలు రాజేశ్వర్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ సీఎం కావాలని ఆకాంక్ష

**-కుర్చీలు పంపిణీ చేసిన రాజనాల**



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
మంత్రి కేటీఆర్ త్వరలో సీఎం కుర్చీలో కూర్చొని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ వరంగల్ చౌరస్తాలో వినూత్న రీతిలో పేద ప్రజలకు దాదాపు 200 కుర్చీలను పంపిణీ చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు సీఎం కేసీఆర్ నాయకత్వంలో మంత్రి కేటీఆర్ తెలంగాణ ఐటీ ఫార్మసీ కంపెనీలను తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతున్న మంత్రి కేటీఆర్ రాబోయే రోజుల్లో సీఎం కుర్చీలో కూర్చోవాలని ఆశిస్తూ పేద ప్రజలకు దాదాపు 200 కుర్చీలను పంపిణీ చేయడం జరిగింది.

## కార్పోరేటర్ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ



**పోచమ్మమైదాన్, జనవరి 13, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్ పోచమ్మమైదానలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద గల ఏఎన్ఆర్ అపార్ట్‌మెంట్‌లో లయన్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి ఆధ్వర్యంలో డివిజన్‌లోని పేదలకు రగ్గులు, దుప్పట్లు, పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు లయన్ క్లబ్ ప్రతినిధులకు, కార్పోరేటర్ బస్వరాజుకుమారస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం దృష్టికి అర్చక ఉద్యోగుల సమస్యలు

పాలకుర్తి, జనవరి13 ప్రభాతవార్త : రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అర్చక ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర జేఏసీ కన్వీనర్ డీవీఆర్ శర్మ సీఎం కేసీఆర్‌కు వివరిస్తూ వినతిపత్రాన్ని అందచేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన సీఎం కేసీఆర్‌కు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా గ్రాండ్ ఇన్ ఎయిట్‌ద్వారా వేతనాలు అందించడంపై ముందుగా సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఐతే నెల నెల వేతనాలు అందుకోవడంలో ఎదురవుతున్న సమస్యను వారికి వివరించారు. సర్వీస్ కాలంలో మూడేళ్ల సేవలందించిన ప్రతీ ఒక్కరికి గ్రాంటినెంట్ ద్వారా అర్చక ఉద్యోగులకు వేతనాలు అందించాలని కోరారు. అదేవిధంగా దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగులకు పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జిల్లా కేంద్రంలో దేవాదాయ శాఖ స్థలాలను గృహ నిర్మాణ సముదాయాలకు ఆలయ అర్చక ఉద్యోగులకుపంపిణీ చేసి ఇంటి నిర్మాణాలకు సహకరించాలని విజ్ఞప్తిచేశారు. వినతిపత్రం అందించిన వారిలో వరంగల్‌జేఏసీ కన్వీనర్ భద్రకాళి సత్యం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందశర్మ, కురవి వీరభద్రస్వామి ముఖ్య అర్చకులు రెడ్డియాల శ్రీనివాస్ వేదపండితులు బాలకృష్ణ శర్మ,



శ్రీకాంత్ చార్యులు పాల్గొన్నారు.

# కురుమ సంఘానికి తన పూర్తి సహకారం



లింగాలఘణపురం, జనవరి13 ప్రభాతవార్త

: లింగాలఘణపురం మండలకేంద్రంలో మండల కురుమసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన నూతన కురుమసంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హాజరై వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సంఘ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మండల కురుమ సంఘానికి శుభాకాంక్షలు తెలియచేశారు. కురుమసంఘానికి తన పూర్తి సహకారం ఉంటుందని, తాను ఈస్థాయికి ఎదిగి ఇలా ఉన్నానంటే తాను చదువుకోవడం వల్లనే అని, చదువు ప్రతీ ఒక్కరికి విలువలను నేర్పుతుందని కురుమసంఘ బిడ్డలందరు కూడా చదువుకోవాలని, నీతి నిజాయితీ పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. కురుమసంఘం వారు తమకు సంఘ భవనం కావాలని కోరగా తమకు రాబోయే సీడీపీ నిధులనుంచి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి మండల ముఖ్య కురుమసంఘం నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆర్‌యుపీపీటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

జఫర్‌గడ్, జనవరి13 ప్రభాతవార్త : రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా రాష్ట్ర క్యాలెండర్‌ను జఫర్‌గడ్ నోడల్ అధికారి ఎండి.ఫర్వేజ్ చేతుల మీదుగా కూనూరు ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ పండితుల కలలు త్వరలో నెరవేరాలని ఆకాంక్షించారు. ఈసందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా అధ్యక్షులు ములుకనూరి శంకర్ మాట్లాడుతూ 12వ బెంచ్‌పై భాషా పండితులకు సంబంధించిన అప్‌గ్రేడేషన్ కేసుపై వాదనలు జరిగాయి. ఈ సంక్రాంతి సెలవుల తరువాత పూర్తి వాదనలు ఉండే అవకాశం ఉన్నాయి. అందులో పండితులకు న్యాయం జరిగే విధంగా తీర్పు వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో





జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సునీల్‌కుమార్ పండితులు కరుణ శ్రీ, ఉమామహేశ్వరి ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, చంద్రమోహన్, రవి, ప్రభాకర్, స్వరూపరాణి, రాజేందర్, అనిల్ కుమార్, వేణుగోపాల్, విజయశ్రీ, సిరాజుద్దీన్, స్వరూపరాణి, యాదగిరి, శ్రీనివాస్,శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ లయన్స్‌క్లబ్ అధ్యక్షునిగా జైనరమేష్‌కు పురస్కారం



జనగామ కల్చరల్, జనవరి13 ప్రభాతవార్త

: లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సంస్థ 320ఎఫ్ డిస్ట్రిక్ నందు 2021-22వ సంవత్సరం గాను ఉత్తమ సేవలు అందించిన సభ్యులకు సంస్థలకు అవార్డ్స్‌ను హన్మకొండలోని శ్రీ రామానుజ కాన్సెప్ట్ స్కూల్‌నందు ఏర్పర్చిన అవార్డ్స్ నైట్‌నందు ఇవ్వడం జరిగింది. జిల్లాలో 80క్లబ్‌లకు గాను ఉత్తమ అధ్యక్ష పదవికి 2021-22గాను లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ అధ్యక్షుడు జైనరమేష్‌కు పురస్కారం అందచేశారు. ఈ అవార్డును మన లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్లు, మల్టిపుల్‌పెద్దలు అయిన విద్యాసాగర్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. రమేష్‌కు పురస్కారం అందుకోవడంపట్ల లయన్స్‌క్లబ్ పెద్దలు అందరు అభినందనలు తెలిపారు. ఇలాంటి అవార్డులను రాబోయే కాలంలో కూడా పొందేటట్లు సేవలు చేయాలని కొనియాడారు. కార్యక్రమానికి మన జిల్లా నుంచి పెద్దలు ముఖ్యులు హాజరయ్యారు.

# క్రీడలవల్ల ఆరోగ్యంగా ఉంటారు

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి13 ప్రభాతవార్త : మండలంలోని చాగల్లు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో కడియం ఫౌండేషనన సహకారంతో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడా పోటీలలో భాగంగా రెండోరోజున స్థానిక సీఐ రాఘువేందర్ ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ క్రీడలు ఆడడం వల్ల యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉంటారని తెలిపారు. క్రీడలతో క్రీడాకారులకు మానసిక ఉల్లాసంతోపాటు క్రీడాకారుల మధ్య స్నేహభావం పెరుగుతుందన్నారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడాలని సీఐ సూచించారు. అదేవిధంగా రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలు నిర్వహిస్తున్న స్వాగత్ యూత్ సభ్యులను, సహకరించిన కడియం ఫౌండేషన్ వారిని అభినందించారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య, ఉపసర్పంచ్ పొన్న రజిత రాజేష్, మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు, బీఆర్ఎస్ జిల్లానాయకులు బూర్ల



శంకర్, కోతిరాములు, కబడ్డీ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్, యూత్‌నాయకులు పొన్నరాజేష్ పాల్గొన్నారు.


## జనగామ వార్త



# గాలిపటాలు ఎగురవేసేటప్పుడు జాగ్రత్త వహించాలి

-డీఈఈ హుస్సేన్ నాయక్

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి13 ప్రభాతవార్త : సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేసే పిల్లలు తగు జాగ్రత్త వహించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎన్‌పీడీసీఎల్ డీఈఈ హుస్సేన్‌నాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పిల్లలు విద్యుత్ తీగలకు దూరంగా గాలిపటాలు ఎగురవేయాలని సూచించారు. గాలిపటాలు ఎగురవేసే సమయంలో వాటికి గల దారం, మాంజాలు విద్యుత్ వైర్లకు చిక్కుకుని విద్యుత్ ప్రవాహానికి అంతరాయం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ఒకవేళ విద్యుతన తీగలకు చిక్కుకున్న గాలిపటాలను తీయడం ప్రమాదకరమని వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని తెలిపారు. అదేవిధంగా కరెంటు బిల్లులపై పడుతున్న అడిషనల్ కన్సంప్షన్ డిపాజిట్ ఇది కేవలం డిపాజిటన మాత్రమేనని ఒకవేళ వినియోగదారుడు కనెక్షన్ క్యాన్సల్ చేసుకుంటే డిపాజిట్ మొత్తాన్ని చెల్లిస్తామని పేర్కొన్నారు. గతంలో 300యూనిట్లు వాడితేనే పీసీడీ ద్యా వసూలు చేసేవాళ్లమని కానీ ఈసారి 300యూనిట్ల లోపు వాడిన వారికి పీసీడీ వసూలు చేయడం జరుగుతుందని హుస్సేన్‌నాయక్ తెలియచేశారు.



# సైబర్ నేరగాళ్లపట్ల జాగ్రత్తగా ఉండాలి

జఫర్‌గడ్, జనవరి13 ప్రభాతవార్త : ఫోన్‌లు చేసి మాయమాటలతో మభ్యపెడుతూ వ్యక్తిగత సమాచారం సైబర్‌నేరగాళ్లు అడుగుతుంటారని, అలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని జఫర్గడ్ ఎస్ఐ బి.మాధవ్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ ఫోన్‌చేసి బ్యాంక్ వివరాలు, ఆధార్‌కార్డు, ఓటీపీ వివరాలను అడుగుతారని, గుర్తుతెలియని వారికి సమాచారం ఇవ్వవద్దని తెలిపారు.



# టీజీయుజీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్

జనగామ టౌన్, జనవరి13 ప్రభాతవార్త : తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందుటకు టీజీయుజీ సి6టి-2023 (తెలంగాణ గురుకుల అండర్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్) పరీక్ష నిర్వహించేందుకు గాను దరఖాస్తుల ఆహ్వానం కొరకు కళాశాల ప్రాంతీయ సమన్వయ అధికారి డీఎస్.వెంకన్న, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.హరిప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఇంటర్ చదువుతూ ఇంటర్ మార్చి 2023లో పూర్తిచేసే విద్యార్థులు అర్హులని తెలిపారు. దరఖాస్తులు చేసుకునే విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షలు ఉండాలని తెలిపారు. విద్యార్థులు బీకాం సీఏ, బీకాం జనరల్, బీఏ హెచ్‌ఈపీ, బీఎస్‌సీ ఎంపీసీ, బీఎస్‌సీ ఎంపీసీఎస్, బీఎస్‌సీ ఎంస్టాటిస్టిక్, బీఎస్‌సీ ఎంజడ్‌సి, బీఎస్‌సీ బీజడ్‌సీ కోర్సులు ఉన్నాయన్నారు. వివరాలకోసం కళాశాల వెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలిపారు.

# కంటివెలుగుపై ఇంటింటా ప్రచారం

కొడకండ్ల, జనవరి13 ప్రభాతవార్త : మండలంలోని రామేశ్వరం గ్రామంలో శుక్రవారం కంటివెలుగు కార్యక్రమంపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. స్థానిక సర్పంచ్



రాముల నాయక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని 18సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రామవరం గ్రామ ఎంపీటీసీ చెంచు మణెమ్మ రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం చాలా విలువైనదని, కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘరానా మోసం..


**-ట్రక్ షీట్‌లో రైతుల ధాన్యం కొరత..**

**-తూకంలో కటింగ్ పోను ట్రక్ షీట్లలో అదనపు దోపిడి**

**-రైతుల నడ్డి విరుస్తున్న సెంటర్ల నిర్వాకం**

మల్హార్‌రావు, జనవరి 13, ప్రభాతవార్త

ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు అడుగడుగునా నిలువు దోపిడికి గురౌతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముఓతే అడవి అన్న చందంగా రైతుల దుస్థితి తయారైంది. మండలకేంద్రమైన తాడిచర్ల పిఏసిఎస్ కొనుగోలు కేంద్రంలో రైతన్నల పరిస్థితి అధోగతిగా తయారైంది. తాడిచన్ల పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యం విక్రయించిన రైతుల ధాన్యాన్ని తూకం వేయగా క్వింటాల్ ధాన్యానికి మూడు నుంచి నాలుగు కిలోల కోత విధించి మిల్లర్ల నుండి రిసీవ్డ్ ముట్టినాక కూడా మళ్లీ ట్రక్ షీట్లలో ఒక్కో రైతు నుండి అదనంగా ఐదు నుంచి ఇరవై బస్తాల వరకు ధాన్యం కోత విధించినట్లు ట్రక్ షీట్లలో పెన్సిల్‌తో నమోదు చేసి రైతులను నిలువునా దోచుకుంటున్నా ఘరానా మోసం శుక్రవారం వెలుగులోకి వచ్చింది. ఇందుకు నిదర్శనమే ట్రక్ షీట్ నంబర్ 9412గల ట్రక్ షీట్‌లో 680బస్తాల ధాన్యంకు గాను మిల్లర్లు 7బస్తాలు కటింగ్ చేయగా



673కు రిసీవ్ వచ్చింది. పిఏసిఎస్ నిర్వాహకులు మాత్రం 37బస్తాల ధాన్యం మిల్లర్లు కటింగ్ విధించినట్లు ట్రక్ షీట్లలో నమోదు చేసి రైతులను దగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రైతులు పిఏసిఎస్ సిఈఓను, సెంటర్ నిర్వాహకులను నిలదీశారు. ఇంకా రైతుల ఖాతాలో సోమ్ము జమ చేయలేదు కదా సరి చేస్తామని బుకాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో మద్ధతు ధర లభిస్తుందని ఆశపడిన అన్నదాతలు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే దళారుల కంటే అడ్డగోలుగా దోచుకోవడం ఏమిటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తూకం వేసి క్వింటాల్‌కు ఎనిమిది కిలోల మేర కోత విధించి అదనంగా ట్రక్ షీట్లలో ధాన్యం బస్తాలు కటింగ్ అయినట్లుగా పెన్సిల్‌తో నమోదు చేసి దోపిడి చేస్తారా అంటూ నిర్వాహకులపై రైతులు మండిపడుతున్నారు. తాడిచర్ల పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాలపైన అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రైతులను దోచుకోవడం పరిపాటిగా మారిందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న ట్రక్ షీట్ల అక్రమ దోపిడీ వ్యవహారంపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని రైతులు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈవ్యవహారంపై త్వరలోనే జిల్లా డిసిఓ అధికారులకు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.




## కనిపించకుండా పోయిన యువతి

భూపాలపల్లి, జనవరి 13, ప్రభాతవార్త

భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని దూదేకులపల్లి గ్రామానికి చెందిన బొడ్డు అనూష (17) ఈనెల 11న ఇంటి నుండి కనపడకుండా పోయిందని బొడ్డు రాజు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు. ఈనెల 11న ఉదయం 10 గంటలకు వారి కుటుంబ సభ్యులు పోలం పనులకు వెళ్లగా సాయంత్రం 5 గంటలకు తిరిగి రాగా ఇంట్లో అనూష కనపడకుండా పోయిందని తెలిపారు. బంధువుల ఇళ్లల్లో వెతికిన ఆచూకి తెలియనందున పిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఆచూకీ తెలిస్తే సమాచారం అందించాలని కోరారు.

## మాదిగ ఉద్యోగుల క్యాలండర్ ఆవిష్కరణ

భూపాలపల్లి, జనవరి 13, ప్రభాతవార్త



మాదిగ ఉద్యోగుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా క్యాలండర్‌ను శుక్రవారం కలెక్టర్ భవేశ్‌మిశ్రా ఆవిష్కరించారు. ఇల్లందు క్లబ్ హౌజ్‌లో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకరతో కలసి క్యాలండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఓ సామ్యూల్, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీరాం, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కోమురయ్య, మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అద్యక్షుడు ఒనపాకల రాజయ్య, ప్రధాన కార్యదర్శి స్వామి, కోశాధికారి శనిగరం భద్రయ్య, రాష్ట్ర నాయకులు కొత్తూరి ప్రభాకర్, నాయకులు ఉదయ్, రాజు, క్రిష్ణమూర్తి, మొండయ్య పాల్గోన్నారు.

## బూత్ కమిటీలతోనే పార్టీ పటిష్టం

**-బిజేపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్**

చిట్యాల, జనవరి 13, ప్రభాతవార్త



గ్రామీణ స్థాయి నుండి బిజేపి ప్రతిష్టానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బూత్ కమిటీలతోనే పార్టీ పటిష్టత అవుతుందని మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. మండలంలోని నైన్‌పాక గ్రామంలో మండల కార్యదర్శి మాచర్ల రఘు, రాజేష్‌ల ఆధ్వర్యంలో బూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షునిగా జున్నువాల వివేక్, ఉపాధ్యక్షులుగా కుసుంబ లక్ష్మణ్, మెరుగు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా నల్లబెల్లి రాజు, కార్యదర్శులుగా బావు రాధాకృష్ణ, గురజాల శివాజీ, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు వెంకటేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని కోరారు. సమావేశంలో బిజేపి అధికార ప్రతినిధి రావుల రాకేష్, నాయకులు బుగులయ్య, రాయిని శ్రీనివాస్, గోవర్ధన్, మహేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిర్చి పంటలో క్షేత్ర ప్రదర్శన

చిట్యాల, జనవరి 13, ప్రభాతవార్త

మండలంలోని కుమ్మరిపల్లి గ్రామ రైతు చిలువేరు మల్లయ్య మిర్చి పంటలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కలషఖ సీడ్స్ వారి 807రకం మిర్చి పంట విరివిగా కాసి అధిక దిగుబడి వస్తుందని కంపెనీ ఏరియా మేనేజర్ రత్నాకర్ రెడ్డి తెలిపారు. ఈరక విత్తనాలు అధిక చీడపీడల, తెగుళ్లను తట్టుకొని విలువగా కాస్తుందని తెలిపారు. పంటను తిలకించేందుకు సుమారు 300మంది రైతులు హాజరయ్యారు. కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు పువ్వాటి హరికృష్ణ, సేల్స్ మేనేజర్ నాగరాజు, రైతులు పాల్గొన్నారు.



## తాడిచర్ల ఓసిపిని సందర్శించిన అధికారులు



మల్హార్‌రావు, జనవరి 13, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్లలోని ఓసిపి బ్లాక్-1ను శుక్రవారం స్టార్‌య రేటింగ్ లెక్కింపు పర్యవేక్షణ అధికారులు సందర్శించారు. 504 బొగ్గ గనులలో 2019-20, 2021-22సంవత్సరాల్లో నాణ్యత ప్రమాణాలు, పర్యవేక్షణ, రక్షణ ప్రమాణాలు అన్నింటిని దృష్టిలో ఉంచుకొని అధికారుల బృందం సుబ్రహ్మణ్యం(ఓఎస్‌డి-సిసిఓ కొత్తగూడెం), ప్రొఫెసర్ నిట్ వరంగల్ చంద్రశేఖర్, సేఫ్టి జిఎం ఎస్ సాంభయ్య, జిఎం మైన్స్ మోహన్‌రావు, శేషుబాబు, ఎస్ఈ సింగరేణి అధికారుల బృందం పర్యవేక్షించారు. ఈసందర్భంగా అధికారులు, కార్మికులు గనిలో చేపడుతున్న కార్యక్రమాలు, గనుల్లో ఉన్నటువంటి రక్షణ సూత్రాలతో కూడిన ప్రమాణాలను అధికారులకు వివరించారు. ఈసందర్భంగా గని పరిసరాలను, గనిలో అధికారులు తీసుకుంటున్న చర్యలను అభినందించారు. అనంతరం అధికారులను సన్మానించారు. కార్యక్రమంలో మైన్ ఏజెంట్ బాలరాజు, ఏఎమ్మార్ వైస్ ప్రసిడెంట్ శ్రీధర్, సీనీయర్ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, మేనేజర్ మూర్తి, సేఫ్టి అధికారి సురేష్ బాబు, డిజిఎన్ సర్వే సరోత్తం, ప్రాజెక్టు ఇంజనీర్లు కె.కిషన్ తదితరులు ఉన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు..

**-మహముత్తారం ఎస్ఐ జే.నరేష్**

**-డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ముగ్గురిపై కేసు నమోదు**

మహముత్తారం, జనవరి 13, ప్రభాతవార్త

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని మహముత్తారం ఎస్ఐ జే.రమేష్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని కొర్లకుంట గ్రామంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను నిర్వహించారు. ముగ్గురు వ్యక్తులు మద్యం తాగి వాహనాలు నడుపడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. పండుగ పూట క్షేమంగా వాహనాలపై తమ ఇండ్లకు చేరుకొని కుటుంబాలతో సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను మండలంలో ఎప్పటికప్పుడూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున వాహనదారులు మద్యం తాగి వాహనాలను నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## తాటిచెట్టుపై నుండి పడి గీతా కార్మికునికి గాయాలు

చిట్యాల, జనవరి 13, ప్రభాతవార్త

మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన పోశాల భద్రయ్య అనే గీతా కార్మికుడు ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడడంతో కాలు విరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. తన వృత్తిలో భాగంగా భద్రయ్య తాటిచెట్టు పైకి ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడడంతో కాలు విరిగినట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం హన్మకొండకు తరలించినట్లు తెలిపారు. ప్రమాదంలో గాయపడ్డ భద్రయ్యకు ఆర్థిక సహాయం అందించాలని గతాకార్మికులు కోరుతున్నారు.

## గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

**-మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ**

చిట్యాల, జనవరి 13, ప్రభాతవార్త

గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ అన్నారు. మండలంలోని జూకల్ గ్రామం మూడవ, ఐదవ సెంటర్‌లను ఆమె శుక్రవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు, కిషోర బాలికలకు అన్నప్రసాన చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయప్రద, అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మీ, అరుణ, సరిత, అనిత, రజిత, బాలింతలు పాల్గొన్నారు.



# అలరించిన మెగా ముగ్గుల పోటీలు

**700 మంది మహిళలు హాజరు**

**ఆకర్షణగా నిలిచిన కేసిఆర్ బిఆర్ఎస్ చిత్రం**

**విజేతలకు బహుమతుల ప్రధానం**

**హాజరైన గండ్ర దంపతులు**

*భూపాలపల్లి, జనవరి 13, ప్రభాతవార్త*





భూపాలపల్లి పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో శుక్రవారం సంక్రాంతి పండుగ సందర్భంగా బిఎంఆర్ఎం ట్రస్ట్ ఆద్వర్యంలో నిర్వహించిన మెగా ముగ్గుల పోటీలు అలరించాయి. నియోజక వర్గంకు చెందిన పలు మండలాలకు చెందిన సుమారు 700 మంది మహిళలు, యువతులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ముగ్గులను వేసి తమ సంబరాలను జరుపుకున్నారు. ఈకార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గండ్ర గౌతమ్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మహిళలు వేసిన ముగ్గులను పరిశీలన చేసి బహుమతులకు ఎంపిక చేశారు. స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గారి బిఆర్ ఎస్‌ను స్వాగతిస్తూ భారీగా వేసిన ముగ్గు హాజరైన వారిని ఆకట్టుకుంది. మహిళలు వేసి వేసిన ముగ్గులు ఐదు విభాగాల్లో వేయగా గెలుపొందిన వారికి ఒక్కో విభాగంలో ప్రథమ బహుమతి రూ. 5వేలు, ద్వితీయ బహుమతి రూ. 3 వేలు, తృతీయ బహుమతి రూ. 2 వేల చొప్పున అందజేశారు. మండలాల నుండి వచ్చిన మహిళలకు ట్రస్ట్ ఆద్వర్యంలో భోజన సదూపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జడ్పీ వైస్ చైర్మన్ కళ్లెపు శోభారఘుపతిరావు, ఎంపిపి మందల లావణ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్‌రెడ్డి, జడ్పీటీసీలు పులి తిరుపతిరెడ్డి, కౌన్సిలర్‌లు ఎడ్ల మౌనిక, మేకల రజిత, దార పూలమ్మ, చల్ల రేణుక, కుర్మిల రజితశ్రీనివాస్, బద్ది సమ్మయ్య, ముంజాల రవీందర్, ముంజంపల్లి మురళీధర్, సజ్జనపు స్వామి, జక్కం రవీందర్, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండి ఖరీం, టీబీజీకేఎస్ నాయకులు తుమ్మేటి రఘోత్తంరెడ్డి, తాటి అశోక్, గ ్ డ ్ ం క ు వ ా ర ్ ె ం డ ్ ి, లక్ష్మినరసింహారావు, పోరెడ్డి పూర్ణచందర్‌రెడ్డి, బీబీ చారి, పట్టణ మహిళా అధ్యక్షురాలు తిరుపతమ్మ, పట్టణ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు పాల్గొన్నారు.









# అభివృద్ధి వైపు యువకులు

*పరకాల జనవరి 13, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి బీఆర్ఎస్‌పార్టీలో చేరుతన్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం గీసుగొండ మండలం కొమ్మాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ప్రభుత్వం అందించే ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడి గుండెల్లో కేసిఆర్ ఉంటారన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను చూసి దేశంలోని ప్రజలు హరిస్తున్నారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. పార్టీలో చేరిన వారిలో గుట్టు రాజు, జక్కుల రవి, సమ్మయ్య, సంపత్, కొండం, అశోక్, గడ్డల రాజు, కడారి కుమారస్వామి, కంచు నారాయణ, దూడ వమేందర్, గాదం లక్ష్మణ్, చిట్టె సమ్మయ్య, గాదం ప్రవీణ్, యాట రాజు, దూడె రాజు, పల్లె సురేష్, ముద్దెరబోయిన యాకయ్య, నాగబోయిన యాకయ్య, గట్టు జయపాల్‌రెడ్డి, దూడె చంద్రు, కడారి కుమారస్వామి, కొండం అనిల్‌లతో పలువురు చేరారు. మండల ముఖ్య నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



## సింగరేణి ఆద్వర్యంలో క్యాలండర్ ఆవిష్కరణ

*భూపాలపల్లి, జనవరి 13, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా సింగరేణి యాజమాన్యం నూతన సంవత్సర క్యాలండర్‌ను శుక్రవారం జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. జీఎం కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఉద్యోగులు, కార్మికుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యం ఎల్లవేళలా కృషి చేస్తుందని, ఉద్యోగుల అందరూ సమిష్టి కృషితో సింగరేణి నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించుటకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం వెంకటయ్య, ఏజిఎం రామలింగం, జోతి, అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, పర్సనల్ మేనేజర్ బి శివకేశవరావు, ఎస్ఈ శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ సందీప్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్యాంప్రసాద్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

## ప్రతి క్రీడాకారుడు గెలుపు కోసం కృషి చేయాలి

*రాయపర్తి, జనవరి 13, ప్రభాతవార్త*



ప్రతి క్రీడాకారుడు గెలుపు కోసం కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో అభ్యుదయ కమిటీ ఆర్గనైజెషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ ప్రోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని పెంచుకోవాలని అన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజమని ప్రతి క్రీడాకారుడు మైదానంలో గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం యొక్క దృఢత్వం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రామచందర్, ఎండి నయీమ్, ఎండి ఉస్మాన్, పోగులకొండ వేణు, ఎండి లాయక్, ముద్రబోయిన సుధాకర్, చందు, రాముయాదవ్, చందు, మల్లేష్, కృష్ణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌పిఐ ఉమ్మడి జిల్లాల అధ్యక్షురాలిగా లావణ్య

*భూపాలపల్లిరూరల్, జనవరి 13, ప్రభాతవార్త*



రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షురాలిగా బూడిద లావణ్యను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్ తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని ఎల్‌బి నగర్‌కు చెందిన లావణ్య గత కొంత కాలంగా పేదల పక్షాన పోరాటాల కార్యక్రమాలతో పాటు సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న క్రమంలో సేవలను గుర్తించిన రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ ఉమ్మడి వరంగల్ జిల్లాల అధ్యక్షురాలిగా బూడిద లావణ్యను నియమించారు. లావణ్య నియామకం పట్ల భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు మదునమ్మ, దబ్బెట లక్ష్మి, బూడిత సరిత, రావుల ధామన, మారెపల్లి సంధ్య, నేరేళ్ల మణి, మారేపల్లి మహేష్, చిలుక సాయి, అల్లం సాగర్, అల్లం కల్యాణ్ హర్షం ప్రకటించారు.

## సబ్‌స్టేషన్‌ను తనిఖి చేసిన ఎస్ఈ మదుసుధన్

*రాయర్తి, జనవరి 13, ప్రభాతవార్త*



రాయపర్తి మండలంలోని కొత్తూరు సబ్‌స్టేషన్‌ను ఎలక్ట్రికల్ ఎస్ఈ మదుసుధన్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీబీ కెనాల్‌పై అనాధికార అగ్రికల్చర్ మోటార్ సర్వీసులు నడుస్తుండడంపై చూసి సిబ్బంది మందలించారు. ఇలాంటి అనాధికార సర్వీసులు వాడటం వల్ల ఫీడర్‌బాక్స్‌పై అధిక లోడ్ రావడం జరుగుతుందని వెంటనే రైతులు వాటిని తొలగించాలని అన్నారు. అనంతరం అక్కడే ఉన్న వినియోగదారులతో మాట్లాడి సప్లై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులకు మోటర్లకు బిగించే కెపాసిటర్‌ల కలిగే లాభాలను వివరించారు. కెపాసిటర్ల వల్ల మెరుగైన ఓల్టేజి వచ్చి మోటర్లు కాలిపోకుండా ఉంటుందని, తద్వారా లైన్ కష్టాలను తగ్గించుకోవచ్చని అన్నారు. వినియోగదారులు తమ గృహ అవసరాల కోసం శివ సెంటర్లలో తమకు గల సర్టిఫికెట్లను సమర్పించి విద్యుత్ కనెక్షన్లు తీసుకొనుటకు సమర్పించి విద్యుత్ కనెక్షన్ తీసుకున్నచో నెలకు 101 యూనిట్ల లోపు యోగించిన ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యుత్‌కు అర్హులు అవతారని అన్నారు. అలాకాకుండా డైరెక్ట్‌గా కొక్కాలు తగిలించి విద్యుత్‌ను వాడుకున్న వారిపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ బిక్షపతి, ఏడీఈ ప్రశాంత్, ఏఈ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం ఉక్కు పరిశ్రమ ఇవ్వకుండా బిజెపి నాయకులకు ఓట్లుఅడిగే హక్కులేదు

## మంత్రి సత్యవతి రాథోడ్

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్



విభజన హామిలో ఉన్న బయ్యారం ఉక్కుపరిశ్రమను కేంద్ర ప్రభుత్వం మంజూరు చెయ్యాలని . ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చెయ్యకపోతే ఈ ప్రాంతంలో బిజెపి నాయకులు ఓట్లు అడిగే హక్కులేదని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం మహబూబాబాద్‌లో సియం పర్యటను విజయవంతం చేసిన సందర్భంగా శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సియం జిల్లాకు వరాల జల్లు కురి పించాడని ఒక్క మహబూబాబాద్‌మున్సిపాల్టీకే 50కోట్లు డోర్నకల్‌కు25కోట్లు మరిపెడకు25కోట్లు తొర్రూర్‌కు25కోట్లు ఇచ్చారని తెలిపారు. జిల్లాలో అన్నిసౌకర్యాలతో కూడిన రెసిడెన్షియల్ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. జిల్లాలో బాలికల కోసం కేజి టూ పీజి గురుకుల పాఠశాల ప్రారంబించుకో బోతున్నామని చెప్పారు. ఈనెల 18న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు జిల్లానుండి లక్షా20వేలమంది హాజరౌతారని ఈ తరలింపుకు సంబందించి 14నఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖమ్మం సభ జన సమీకరణపై ప్రజాప్రతి నిదుల సమావేశంను ఏర్పాటు చేశామని తెలిపారు. సియం కార్యక్రమంను విజయవంతం చేసినందుకు ప్రజలకు ప్రజాత్రినిదులకు కార్యకర్తలకుఅదికారులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జడ్‌పి చైర్మన్ కుమారి అంగోత్ బిందు, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి, కురివి జడ్‌పి చైర్మన్ వెంకట్‌రెడ్డి, బయ్యారం పిఎసిఎస్ చైర్మన్ మూలమదూకర్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, గుగులోత్ శ్రీరామ్‌నాయక్‌లు ఉన్నారు.

# నూతన కలెక్టరేట్‌కు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి

## - అధికారులను ఆదేశించిన కలెక్టర్

మహబూబాబాద్, ప్రభాతవార్త:



జిల్లాలో నూతనంగా నిర్మాణం చేసిన సమీకృతి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి అధికారులను జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టర్ కార్యాలయ భవనాన్ని అధికారులతో సందర్శించి తక్షణమే భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యాలయం చుట్టూ భద్రతకై ఫెన్సింగ్‌ని ఏర్పాటుచేయాలని, లైటింగ్, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, 24 గంటల పాటు సెక్యూరిటీ ఉండే విధంగా సిబ్బందికి విధులు కేటాయించాలన్నారు. అదేవిధంగా కార్యాలయంలో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రతి గదిని కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఇంటర్నెట్ సదుపాయం కొరకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 17 వరకు కార్యాలయాన్ని అన్ని సదుపాయాలతో అందేచేయాలని అదనపు కలెక్టర్‌కు సూచించారు. ఆ తదుపరి ఈ నెల 18వ తేదీన పాత కలెక్టర్ కార్యాలయం నుండి నూతన కలెక్టర్ కార్యాలయమునకు తరలించి తమకు కేటాయించిన శాఖలలో సామాన్లను ఏర్పాటుచేసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డేవిడ్, అధికారులు తనేశ్వర్, సుబ్బారావు, వెంకటరమణ, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నాన్‌టీచింగ్ ఎంప్లాయిస్, వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా కస్తూర్బా గాంధీ స్కూల్, కళశాలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగుల, సిబ్బందుల వేతనాలు పెంచాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కెజిబివిలో విద్యార్థుల సంఖ్యకనుగుణంగా హాస్టల్ సిబ్బందిని పెంచాలన్నారు. ఏదైనా ప్రమాదవశాత్తు సిబ్బంది మరణిస్తే 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఈ నెల 30న హైద్రాబాద్‌లో కెజిబివి నాన్‌టీచింగ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శేహిది, సరిత, నాగమ్మ, పుల్లమ్మ, లలిత, జ్యోతి, లక్ష్మీకాంత, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం ఉక్కును రక్షణ స్టీల్‌కు వద్దన్నది జిందాల్‌కు ఇవ్వడానికా? : గౌని

బయ్యారం జనవరి14 ప్రభాతవార్త:

బయ్యారం ఉక్కును రక్షణ స్టీల్‌కు వద్దన్నది జిందాలుకు ఇవ్వడానికేనా ? బయ్యారం ఉక్కును ప్రయివేటు కంపెనీలకు కట్ట బెడితే చూస్తూ ఊరు కోమని ఎన్‌డి జిల్లా కార్యదర్శిగౌని ఐలయ్య హెచ్చరించాడు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముందుకు రానందున బయ్యారంలో జిందాల్ కంపెనీ ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేస్తే సంపూర్ణంగా సహక రిస్తామని వారికి అన్ని రకాల సహాయ సహా కారాలు అందజేస్తామని రాష్ట్ర మంత్రి కెటిఆర్ జిందాల్ సంస్థ యండి సజ్జన్ జిందాల్‌కు హామీ ఇవ్వడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రయివేట్ కార్పోరేట్ కంపెనీ అయిన జిందాల్ బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత అదివాసీలకు ,స్థానికులకు కలిగే ప్రయోజన మేమిటో కెటిఆర్ సెలవివ్వాలన్నారు .అమోద ,రక్షణ కంపెనీలకు గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం బయ్యారంలో ఉక్కును అప్పగిస్తే తెలంగాణ ప్రజలు పోరాడి దానిని రద్దుచేయించారని .రక్షణ స్టీల్స్ ఒప్పందాన్ని రద్దు చేయించి జిందాల్‌కు ఇవ్వడానికి కాదని దీనిని కెటిఆర్ గుర్తించాలని అన్నారు. ప్రయివేట్ కంపెనీలకు ఇవ్వడం వల్ల ఉద్యోగాలలో రిజర్వేషన్ ఉండదని ప్రజలకు గాని ప్రభుత్వానికి గాని ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వం బయ్యారం ఉక్కు పరిశ్రమకు నిర్దిష్ట హామీ ఇచ్చినా బిజెపి ప్రభుత్వం దానిని అమలు చెయ్యడానికి సిద్దంగా లేదని ,దానిని సాకుగా చూపి బిఆర్ఎస్ ప్రభుత్వం బయ్యారం ఉక్కును ప్రయివేట్ వాళ్లకు కట్టబెట్టడానికే పూనుకుంటుందన్నారు. బయ్యారం ఉక్కును ప్రభుత్వమే ఏర్పాటు చెయ్యాలని కాదని ప్రయివేట్‌వాళ్లకు అప్పగిస్తే పెద్దఎత్తున అందోళనలు చేపడుతామని హెచ్చరించాడు. ఈ సమావేశంలో ఎన్‌డి నాయకులు ఎస్‌కె మదార్, రామగిరి బిక్షం, తుడుం వీరభద్రం, కూనూరి యుగేందర్ ,కొదుమూరి వీరభద్రం, జెర్రిపోతుల బుచ్చయ్య తదితరులు ఉన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## పండుగకు ఊరికి వెళ్లేవారు జాగ్రత్తలు వహించాలి

## - జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్

మహబూబాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:



సంక్రాంతి పండుగ సందర్భంగా తమ సొంత ఊరికి వెళ్లేవారికి జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ తగు జాగ్రత్తలు వహించాలని శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సొంత ఊరికి వెళ్లేవారు తమ ఇంటి వద్ద ఉన్న విలువైన వస్తువులు, ఆభరణాలు, నగదు బ్యాంకుల్లో భద్రంగా ఉంచుకోవాలన్నారు. ఎందుకనగా పండుగ సందర్భంగా ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. అలాగే ఊరికి వెళ్లేవారు సోషల్ మీడియాలో పోస్టు చేయకుండా ఉంటే మంచిదన్నారు. అలాగే ప్రయాణాలు చేసేటప్పుడు గుర్తు తెలియని వ్యక్తులు తినడానికి ఏమైనా ఇస్తే తీసుకోకూడదని, వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. ఈ విషయంలో జిల్లా ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 13, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, వార్డు కౌన్సిలర్లు బాలు నాయక్, యాళ్ల పుష్పలత రెడ్డి, గోగుల అనురాధ రాజు, మార్నేని శ్రీదేవి, బిఆర్ఎస్ నాయకులు మందుల రఘు, పాల్గొన్నారు.

## అంధత్వ నివారణకు కృషి చేయాలి

మరిపెడ, జనవరి 13, ప్రభాతవార్త:

అంధత్వ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జెడ్పీటీసి తేజావత్




శారద అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని సర్పంచులు, కార్యదర్శులు, ఆశావర్కర్లు, వైద్యసిబ్బందితో కంటి వెలుగు కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 18 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములవ్వాలన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేయించుకొని అవసరమున్న వారికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేస్తారన్నారు. ఈ సమావేశంలో ప్రాథమిక వైద్యాధికారి రవి, ఎంపీడీవో ధన్‌సింగ్, ఎంపీవో పూర్ణచందర్ రావు, పాల్గొన్నారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

దంతాలపల్లి, జనవరి 13, ప్రభాతవార్త:

ఈ నెల 18 నుండి ప్రారంభం కాబోయే కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి వోలాద్రి ఉమ అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ నిరుపేదలైన వృద్ధులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు, కళ్ళజోళ్లు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోవిందరావు, ఎంపీవో అఫ్సర్ పాషా, వైద్యాధికారి శైలజా రెడ్డి, పలు గ్రామాల కార్యదర్శులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు



నర్సింహులపేట, జనవరి 13,ప్రభాతవార్త

రైతులు సరైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని కొమ్ములవంచ, ముంగిమడుగు, గోల్‌బొడ్కా తండాలో రైతులు సాగుచేసిన మిర్చి పంటను పరిశీలించారు. పరిశీలన అనంతరం మాట్లాడుతూ....మిర్చి పంటల్లో ఎక్కువగా రసం పీల్చే పరుగులు, తెల్లదోమ, పచ్చదోమ, తామర పురుగు, నల్లి రసం పీల్చే పరుగులు అధికంగా ఉన్నందున వాటి నివారణకు తగిన మందులు పిచుకారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కరిష్మా, మౌనిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భోగి సంబరాల సందడి షురూ...

## -గ్రామాల్లో సంప్రదాయ ఆటలు, ముగ్గుల పోటీలు

## -పల్లె బాటపట్టిన పట్టణ వాసులు



కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

పెద్ద పండగ రానే వచ్చింది... ముందుగా భోగభాగ్యాలు ప్రసాదించే భోగి వైభవానికి తెలుగు గుమ్మటాల పచ్చిని మామిడి తోరణాలతో సిద్ధమయ్యాయి. ఎర్రని భోగి మంటలకు వాడలన్నీ వేదికలుగా మారాయి. ఉరుకుల పరుగుల జీవితాలకు తెరదించి కాసేపు ఆత్మీయుల నడుమ 'సంక్రాంతి' జరుపుకునేందుకు 'తెలుగు లోగిళ్లన్నీ' బంధువులు, ఆత్మీయుల రాకతో నిండుగా కళకళలాడుతున్నాయి.

ముంగిళ్లలో రంగు రంగుల రంగవల్లులు... వీనుల విందుగా హరిదాసుల సంకీర్తనలు... వీధి వీధినా గంగిరెద్దుల విన్యాసాలు... ఆకాశంలో పతంగుల రెపరెపలు... ఇంటింటాల చుట్టాలు... నోరూపించే పిండి వంటలతో పల్లెలన్నీ సంక్రాంతి సంబరాలకు ముస్తాబయ్యాయి. విద్య, ఉద్యోగం, వ్యాపారం నిమిత్తం స్వగ్రామాలను వదిలీ పట్టణాలు, నగరాలకు చేరిన వారంతా పల్లె గూటికి చేరుకున్నారు.





### కొత్త అల్లుళ్లక స్వాగతం...

అన్ని పండుగల్లోకి సంక్రాంతి పండుగ ప్రత్యేకం. ఈ పండుగకు కొత్త అల్లుళ్లను ఇంటికి పిలిచి అత్తమామలు మర్యాదలు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో పండుగకు ఇంటికి వచ్చే కొత్త అల్లుళ్లకు ఆత్మీయ స్వాగతాలు పలకడానికి,వారికి మద్యాదలు చేయడానికి అత్తామామలు సిద్ధమయ్యారు. కూతురు అల్లుళ్లకు నూతన వస్త్రాలను అందజేయడంతో పాటు రుచికరమైన పిండి వంటలు వారికి రుచి చూపిస్తారు. ఇక వరుసకు బావా మరదళ్ల మధ్య జరిగే సరదా సంభాషణలు, ఆటపట్టింపులు చూడముచ్చటగా ఉంటాయి.

### సంప్రదాయ క్రీడలతో యువత కోలాహలం...

సంక్రాంతి అంటే సంప్రదాయాలకు నెలవు. ఈ పండుగ సందర్భంగా నేటి డిజిటల్ యుగంలో కనుమరుగైన అనేక సంప్రదాయ క్రీడలు వెలుగలోకి వస్తుంటాయి. గాలిపటాలు,కర్రా బిల్లా,ఇతర క్రీడలతో యువకులు, ముగ్గుల పోటీలతో యువతలు గ్రామాల్లో కోలాహం చేస్తుంటారు. ఈ సంక్రాంతికి జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు, ప్రత్యేక పోటీలను నిర్వహి స్తుంటారు. ముగ్గులు, క్రికెట్,కబడ్డీ,గాలి పటాలు పోటీలను గ్రామాల్లో నిర్వహిస్తుంటారు.

### మారిన పండుగ వాతావరణం..

సంక్రాంతి పండుగలో కాలంతో పాటు ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. గతంలో పల్లెలో ఇంటింటా భోగి మంటలు వేసేవారు. పక్కింటి వారితో పోటీ పడి మరీ భోగి మంటలకు ఏర్పాట్లు చేసేవారు. ఇంటి ముందు రంగురంగుల రంగవల్లులు వేసి లోగిళ్లను ముచ్చటగా అలంకరించే వారు. హరిదాసులు పాటలు పాడుతూ ఇంటి ముంగిటకు వచ్చి బహుమానాలు స్వీకరించేవారు.

# నిషేధిత మాదక ద్రవ్యాలు విక్రయూస్తే కఠిన చర్యలు

ప్రభాతవార్త:ఉమ్మడి జిల్లా బ్యూరో

జిల్లాలోని నిషేదిత మాదక ద్రవ్యాలు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి తెలపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఛాంబర్లో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిషేదిత మాదక ద్రవ్యాల విక్రయం, వినియోగంపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కార్యచరణ రూపొందించాలని ఎవరైనా విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మాదక ద్రవ్యాల నిర్మూలన దిశగా చేపట్టబోయే కార్యక్రమాలపై కార్యచరణ సిద్ధం చేసి ఈ నెల 16వ తేదీలోగా అందించాలని అధికారులను ఆదేశించారు. 18సం॥ల వయస్సులోపు గల పిల్లలు ఎవరు కూడా మాదక ర్వ్యాలకు అలవాటు పడకుండా భద్రతా చర్యలు తీసుకోవడంతో పాటు మాదక ద్రవ్యాలల వినియోగం వలన కలిగే నష్టాలు, ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిల్లలు వినియోగించకుండా చూడాలని తెలిపారు. వార్తాపత్రికలు, ఛానళ్ళు, స్రార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి రీ-హ్యాబిటేషన్ కేంద్రాలకు పంపించాలని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లల ప్రవర్తన, మార్పులను గమనించాలని, జూనియర్ కళాశాలల విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని తెలిపారు. జలిల్లాలోని విక్రయాలు జరగకుండా జిల్లాకు సరఫరా కాకుండా కట్టుదిట్టమైన నిఘా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో గంజయా సాగు చేసే వారికి రైతుబంధు నలిపివేయాలని జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనపై అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో వైన్ షాపులు లేకుండా విద్యాశాఖ, ఆభ్కారీ, మద్యపాన నిషేద, రెవేన్యూ, సంక్షేమశౄఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని వయస్సు అర్హత లేని వారికి పొగాకు ఉత్పత్తులు, వైన్‌షాపులు, డ్రగ్స్ విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో స్వచ్ఛంద సంస్థల సభ్యులు భాగస్వా మ్యులవ్వాలని మారుమూల గ్రామాల, పురపాలక సంఘాలలో ప్రలకు తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నిర్మూలన చర్యలలో ప్రతి శాఖ పాలు పంచుకోవాలని తెలిపారు.



# తొర్రూరు వార్త

## పరిమితికి మించి ప్రయాణం నేరం : ఎస్సై మంగిలాల్

నర్సింహులపేట, జనవరి 13,ప్రభాతవార్త



పరిమతికి మించి ప్రయాణం నేరమని స్థానిక ఎస్సై మంగిలాల్ ప్రయాణీకులకు సూచించారు. శుక్రవారం ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై పలు వాహానాలను తనిఖీలు నిర్వహించి, డ్రైవర్లకు అవగాహాణ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పరిమతికి మించి వాహానాలు నడుపడం, వాహానాలకు పత్రాలు లేకపోవడం, మద్యం సేవించి నడుపడం చట్ట విరుద్ధం అన్నారు. డ్రైవర్లు చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం చేరుకోవాలని, ఇందుకు విరుద్ధంగా వాహానాలను నడిపితే జరిమాన విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నర్సింహులపేట, జనవరి 13,ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 18నుండి నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి టేకుల సుశీల యాదగిరిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కంటి వెలుగు అవగాహాణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసిఅర్ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండ కంటి వెలుగు కార్యక్రమానియన ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్ని వసతులు కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అర్ఎస్ఎస్ మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, వైఎస్ ఎంపిపి దేవేందర్ నాయక్, డాక్టర్ స్పందన, సిఎచ్ఓ బాలాజీ నాయక్, కొమ్ములవంచ సర్పంచ్ దాసరోజు వెంకటేశ్వర్లు, ఎంపిటీసిల ఫోరం అధ్యక్షులు రవి కుమార్, ఎంపిటీసి అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# మచ్చర్ల మల్లన్న జాతర షురూ

**నేడు శోభాయాత్రతో ప్రారంభం**

**16న కళ్యాణోత్సవం**





గూడూరు, జనవరి 13, ప్రభాతవార్త

మండలంలోని మచ్చర్ల శివారులో ఉన్న దేవుని గుట్ట అటవీప్రాంతం నాలుగు రోజుల పాటు భక్తజన సందోహానికి, జాతర సందడికి వేదిక కానుంది. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే జాతర అడవిలో సందడి చేయనుంది. యాభయ్యేళ్లక్రితం గ్రామానికి తూర్పున ఉన్న దేవుని గుట్టపై వెలిసిన మల్లిఖార్జునస్వామికి ప్రతియేటా సంక్రాంతి పర్వదినం సందర్భంగా కళ్యాణోత్సవం నిర్వహించడం ఇక్కడి ఆనవాయితిగా వస్తున్నది. ఈవేడుకలతో నాలుగు రోజుల పాటు ఈ ప్రాంతం జనారణ్యం కానుంది. గ్రామ యాదవుల సహకారంతో కొన్నేళ్లుగా క్రమంగా దేవుని గుట్టపై గుడి ఏర్పాటు, విగ్రహాల ఏర్పాటు వంటివి సమకూర్చుకున్నారు. ఇందుకు తగినట్టుగా ప్రతి సంవత్సరం క్రమేపి జాతర అభివృద్ది చెందుతూ వస్తున్నది. మల్లిఖార్జున స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకునే భక్తుల సంఖ్య కూడా ఏయేటికాయేడు పెరుగుతూ వస్తూనే ఉంది. గుట్టపై స్వామి వారి కళ్యాణోత్సవం అనంతరం చివరి రోజు గుట్ట కింద ఉన్న ఎల్లమ్మ తల్లి వద్ద కూడా పూజలు నిర్వహించి వనభోజన వేడుక నిర్వహించడం కూడా ఆనవాయితి. ఆరోజు వివిధ గ్రామాల నుండి అక్కడి తరలివచ్చే భక్తుల సంఖ్య కూడా ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా వచ్చి ఎల్లమ్మతల్లి కళ్యాణవేడుక, ఇతర కార్యక్రమాలను తిలకించడంతో పాటు వనభోజన కార్యక్రమం చేపడతారు. జాతర సందర్భంగా గుట్టమీద, గుట్ట కింద దేవతలకు బోనాలు సమర్పించే ఘట్టం భక్తులకు కనువిందు చేస్తుంది. ఇది ఈ జాతర ప్రత్యేకతగా చెప్పవచ్చు. మొత్తానికి నాలుగు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్న ఈ జాతరను ఈ సారి కూడా విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేసారు. జాతరకు సంబంధించిన కార్యాచరణను కూడా సిద్ధం చేసారు. ఈనెల 14 నుండి 17 వరకు ఈ జాతర కొనసాగనుంది. ఈ నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమాల వివరాలను జాతర నిర్వహణ కమిటీ ప్రకటించింది. కరపత్రాల రూపంలో ప్రచారం చేపట్టింది. ఈనెల 14న జాతర ప్రారంభ సూచకంగా మచ్చర్ల నుండి యాదవసంఘం ఆధ్వర్యంలో అక్కడి యాదవ కుటుంబాలతో పాటు పరిసర ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తులు శోభాయాత్ర పేరుతో గ్రామం నుండి దేవునిగుట్టకు చేరుకొని కార్యక్రమాలకు శ్రీకారం చుడుతారు. ఆ తెల్లవారి 15న ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తారు. ఈనెల 16న సోమవారం గుట్టపై ఉన్న గుడిలో కొలువుదీరిన మల్లిఖార్జున స్వామి, కేతమ్మ, మేదేలమ్మల కళ్యాణమహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఆరోజు మధ్యాహ్నం 1.30 గంటలకు ఈ వేడుక నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఆ తర్వాత అదే రోజు సాయంత్రం దేవతలకు బోనాలు సమర్పించే ఘట్టం భక్తులకు కనువిందు చేయనుంది. ఈ కార్యక్రమం తర్వాత భక్తులు దీక్ష విరమణ చేసి గుట్ట కిందికి దిగి ఎల్లమ్మతల్లి గుడికి చేరుకుంటారు. ఆ తెల్లవారి మంగళవారం ఎల్లమ్మ గుడి వద్ద పట్నాలు వేసి ఒగ్గు కథలు చెప్పడం, మేకపోతును మత్తకొల్పడం, అనంతరం బద్ది పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం వంటి కార్యక్రమాలను పూర్తి చేసి జాతరకు ముగింపు పలుకుతారు. జాతర ఆసాంతం పూజారులు చెప్పే ఒగ్గు కథలు, వేసే రంగురంగుల పట్నాలతో భక్తులకు వీనులవిందుతో పాటు కనువిందు కూడా చేస్తాయి. కాగా ప్రతియేటా తరలివచ్చినట్లుగానే భక్తులు ఈ జాతరకు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

**గూడూరు వార్త**

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## బీజేపి గిరిజన మోర్చా మండల అధ్యక్షుడిగా రూప్లా



కొత్తగూడ జనవరి 13 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా కొత్తగూడ మండల అధ్యక్షుడిగా మండలం కేంద్రంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన గుగులోతు రూప్లా నాయక్ ను నియమించినట్టు బీజేపీ గిరిజన జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసం నరేష్ మరియు బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా రూప్లా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళల పోరాడుతాని తెలిపారు. తన నియామకానికి సహకరించిన గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాతోతు హుసేన్నాయక్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రాంచందర్రావు, ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్రెడ్డి, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రాంబాబు నాయక్ మరియు బీజేపీ జిల్లా నియోజకవర్గ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు యాదగిరి, వజ్జ రవి, బీజేవైఎం మండల అధ్యక్షులు కొట్టె శ్రీను, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు సిరబోయిన యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదొడ్డి సర్పంచ్ ఆధ్వర్యంలో వాలిబాల్ కిట్లు పంపిణీ



వాజేడు ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి, ఇప్పగూడెం, సుందరయ్య కాలనీ గ్రామాలలోని యువతకు సర్పంచ్ పాయం జయలక్ష్మి వాలిబాల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తుకు కేంద్ర బిందువు యువత తలుచుకుని ఎన్నో విజయాలను సునాయాసంగా అందుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అంతటి శక్తి యువతకి ఉంది అన్నారు. క్రీడలు ఆడడంతో శరీరానికి వ్యాయామం అవుతుందని, యువకులు చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉదయం వ్యాయామం చేయాలి, ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. యువకులు గంజాయి, జూదం వంటి చెడు అలవాట్లకు, ఇతర చెడు మార్గాల వైపు వెళ్లకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాయం జానకి రమణ, నాంపల్లి లక్ష్మీనారాయణ, శ్రీను, ఏసుబాబు, ముత్తరబోయిన శ్రీనివాస్, ఎంట్టి సంతోష్, కంబాలపల్లి గణపతి, మేడం ప్రకాష్, చెన్నం సాంబశివరావు, మూడు గ్రామాల యువకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టార్గెట్ హిడ్మా..!

**- ఎదురుకాల్పుల్లో తప్పించుకున్న హిడ్మా -మోహరించిన పోలీస్ బలగాలు -సంచలనల హిడ్మా ఆరు దఫాలుగా తప్పించుకునే -కేంద్ర బిందువుగా నిలిచిన హిడ్మా**



తాడ్వాయి ప్రభాతవార్త:

తెలంగాణ, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో ఎదురు కాల్పుల నుంచి రెప్పపాటులో తప్పించుకున్న మావోయిస్ట్ హిట్లిస్ట్ హిడ్మా టార్గెట్ అయ్యాడు. మూడు రాష్ట్రాలకు చెందిన పోలీస్ బలగాలను తప్పించుకున్న హిడ్మా కోసం అడవులను జల్లెడ పడుతున్నారు. భద్రత బలగాలు భారీగా మోహరించి చెట్టు పుట్ట అనకుండా గాలిస్తున్నారు. ఇదీ ఇలా ఉండగా పోలీస్ ఎదురుకాల్పుల నుంచి ఆరు దఫాలుగా తప్పించుకున్న మావోయిస్టు కామెండర్ సంచలనలకు కేంద్ర బిందువుగా మారాడు. పోలీస్ బలగాలకు కొరకరాని కోయగా మిగిలాడు. 2017లో గాలింపు చేస్తున్న పోలీసులను లక్ష్యంగా చేసుకుని మందుపాత్రలు అమర్చిన సంఘటనలో పోలీసులు చనిపోయారు. ఇదే కాకుండా 2012లో భారీ విస్పోటనం జరిపి పోలీసులను మట్టుపెట్టిన సంఘటన చోటుచేసుకుంది. ఇవి మారవక ముందే 2022లో భారీ పోలీస్ బలగాలు గుట్టను చుట్టుముట్టగా తప్పించుకున్నాడు. తాజాగా నాలుగు రోజుల క్రితం తెలంగాణ, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దులో జరిగిన ఎదురుకాల్పుల్లో పోలీసులకు ముచ్చె మటలు పట్టించి తప్పించుకునేను. ఈ సంఘటన చత్తీస్గఢ్ తెలంగాణ, ఒడిస్సా మూడు రాష్ట్రాల్లో కలకలం రేపింది. పోలీసులకు జీర్ణించుకోలేని విధంగా మారాడు. ప్రజా గెరిల్లా యాక్షన్ టీమ్కు నాయకత్వం వహిస్తున్న హిడ్మాను పోలీసులు టార్గెట్ చేసుకున్నారు. అతడే లక్ష్యంగా ఆపరేషన్ చేపట్టారు.

# సిహెచ్సి వైద్యుల నిరసన



గూడూరు, జనవరి 13, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండ్పై ఇటీవల ఓ పేషెంట్ బంధువులు జరిపిన దాడిని ఖండిస్తూ గూడూరు సిహెచ్సి వైద్యులతో పాటు సిబ్బంది నిరసన తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఆసుపత్రి మేన్ గేట్ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వైద్యులపై దాడులు సరైంది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ వీరన్న, దంత వైద్యుడు భరత్రెడ్డితో పాటు పలువురు వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సేవాలాల్ గుడి నిర్మాణం చరిత్రలో నిలిచిపోవడమే నాసంకల్పం

## గిరిజనులు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**పాలకుర్తి, జనవరి13 ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రంలో సేవాలాల్ గుడి నిర్మాణం చరిత్రలో నిలిచిపోవడమే నా సంకల్పం అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో బంజార ఉద్యోగుల రౌండ్‌టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భాగవతం రాసిన బమ్మెరపోతన, రామాయణం రాసిన వాల్మీకి, మొదటి తెలుగు కవి పాల్కురికి సోమనాథుడు ఉన్న పాలకుర్తి చరిత్రను ప్రపంచానికి తెలియచేయాలని అన్నారు. సేవాలాల్ మహరాజ్ గుడికోసం ఇప్పటికే కోటి రూపాయలు ఇచ్చినట్లు, రాష్ట్రంలో నంబర్‌వన్‌గా ఉండాలని అన్నారు. గిరిజనులు వారి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని ఆయన అన్నారు. గిరిజనులు పండగలకు వారి డ్రెస్‌కోడ్‌ను తప్పనిసరిగా వేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం మండలంలోని బమ్మెర గ్రామంలో పోతన విగ్రహాన్ని ఎమ్మెల్సీ కడియం శ్రీహరితో కలిసి ఆవిష్కరించారు. బమ్మెర క్షేత్రం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని పోతన కీర్తిని పదిమందికి తెలియచేయాలని మంత్రి దయాకర్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా గిరిజన సంఘం నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# వార్త క్యాలెండర్‌ను అవిష్కరించిన మంత్రి



**ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్ :** వార్తనూతన క్యాలెండర్‌ను రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో అవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాలను నిర్భంగా రాయడంలో వార్త ముందు వరుసలో ఉందని తాను వార్తలో వచ్చె వార్తలను చూస్తానని ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చివాటి పరిస్కారం కోసం తన వంతుగా తన పాత్రను పోషించాలని కోరారు. ప్రజలు అదరించే విదంగా వార్తలు ఉండాలని అప్పుడే ప్రజాదరణ లబిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరోచీఫ్ మద్దినేని గుట్టయ్య, మహబూబాబద్ అర్‌సి ఇన్‌చార్జీ అకుల రమేష్ వివిద దినపత్రికల న్యూస్‌చానల్స్ రిపోర్టలు ఉన్నారు.

# కంటివెలుగు ఆహ్వాన పత్రిక ప్రతి ఇంటికి అందాలి

## కంటి పరీక్షలకు ఆధార్‌కార్డు తప్పనిసరి... సమీక్షలో కలెక్టర్ భవేశ్‌మిశ్రా



**భూపాలపల్లి, జనవరి 13, ప్రభాతవార్త** జిల్లాలో ఉన్న ప్రతి ఇంటికి కంటి వెలుగు ఆహ్వాన పత్రిక అందేలా కార్యాచరణ రూపొందించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులకు సూచించారు. కంటివెలుగు నిర్వహణపై శుక్రవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమంను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నందున ఎటువంటి లోపాలు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని పట్టణ ప్రాంతంలో మూడు బృందాలు, గ్రామీణ ప్రాంతాల్లో 22 బృందాలు 100 పనిదినాలలో కంటి వెలుగు కార్యక్రమంను నిర్వహించంటం జరుగుతుందన్నారు. జిల్లాలో కంటి వెలుగు నిర్వహణ కోసం అవసరమైన పరికరాలు, వైద్య బృందాలు సిబ్బంది అందుబాటులో ఉన్నారని, జిల్లాలో రూపొందించిన షెడ్యూల్ ప్రకారం ప్రతి ఇంటికి వారి గ్రామాల్లో లేదా వార్డుల్లో కంటివెలుగు శిబిరం నిర్వహించే తేది వివరాలు, నిర్వహించే ప్రదేశం తదితర వివరాలు తెలియజేస్తూ ఆహ్వాన పత్రికను అందజేయాలని ఆదేశించారు. జనవరి 18 మద్యాహ్నం 1 గంట సమయంలో సీఎం కేసిఆర్ ఖమ్మంలో రెండవ విడత కంటివెలుగును లాంచనంగా ప్రారంభించిన అనంతరం జిల్లాలో నిర్వహించాలని సూచించారు. కంటివెలుగు శిబిరానికి వచ్చే 5 నెలల పాటు ప్రతి రోజు క్యాంపు వద్దకు జనం వచ్చేలా ప్రణాళిక తయారు చేయాలని, శిబిరాల వద్ద రద్దీ ఏర్పడకుండా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కంటివెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలు డాటా ఎంట్రీ నమోదు చేసేందుకు వీలుగా తప్పనిసరిగా ఆధార్‌కార్డును తెచ్చుకునేలా అవగాహన కల్పించాలని, ప్రజలకు అవసరమైన త్రాగునీరు, కుర్చీలు, టెంట్‌లు వేయాలని, వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో జనవరి 16న కంటివెలుగుపై అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీరాం, డిఆర్‌డిఏ పిడి పురుషోత్తం, జడ్పీ సీఈఓ రఘునందన్, సీపీఓ సామ్యూల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కంటివెలుగు నిర్వహణకు సర్వం సిద్ధం

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య





**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ఈనెల 18నుంచి ప్రారంభం కాబోయే కంటివెలుగు క్యాంపుల నిర్వహణ ప్రత్యేక అధికారులు, మెడికల్ ఆఫీసర్, సంబంధిత సిబ్బందితో శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయనతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కంటివెలుగు రెండవ దశ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామని ఎలాంటి డివియేషన్ లేకుండా కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక బృందం సభ్యులు ఆహ్వానాలు, ప్రజలను సమీకరించి క్యాంపును విజయవంతం చేయుటకు సిద్ధంగా సిబ్బంది ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 26క్యాంపులు ఏర్పాటు చేశామని ఆ క్యాంపుల ద్వారా ఎఆర్ మిషన్స్, పరికరాలు అన్ని సంబంధిత క్యాంపులకు చేరాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఎట్టిపరిస్థితుల్లో విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. క్యాంపుల వారిగా నియమించిన ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ క్యాంపులో నిర్వహణపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.మహేందర్, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారులు మధుమోహన్, కృష్ణవేణి, డీపీవో వసంత, డీఈవో కె.రాము, సీపీవో ఇస్మాయిల్, కంటివెలుగు నోడల్ అధికారి డాక్టర్ కె.భాస్కర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వసూళ్ళకు అడ్డాగా మీసేవా కేంద్రాలు

గతంలో రెవెన్యూ కార్యాలయంలో కొందరు అండదండలతో అనేక వ్యవహారాలు నడిపించారు. డబ్బులు వసూళ్ళు చేస్తూ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. దీనికి రెవెన్యూ కార్యాలయం అధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో వారి ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతుంది.

మంగపేట మండలంలోని కత్తిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పెరికలకుంటకు గ్రామానికి చెందిన బాదితులు చీమల చిన్నరామయ్య, చీమల పెద్ద రామయ్య, శ్రీనివాసరావు మొత్తం 4గురు బాదితులు మంగపేట తహశీల్దార్ శ్రీనివాసులుకి పిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన అధికారులు మంగపేట మండల కేంద్రంలో ఉన్న మీసేవా యజమాని తాళ్ళపెల్లి కిషోర్‌కు శుక్రవారం షోకాజ్ నోటీస్ జారీ చేశారు. మంగపేట మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయంలో అతనే చక్రం తిప్పేది ఏపని కావాలన్నా మీసేవా లోనే నమోదు చేయాలి అదే సమయంలో ప్రభుత్వం నిర్ణయించిన రుసుము వారికి అసలు లెక్కలోనే ఉండదు నిబంధనల ప్రకారం వారు పని చేయరు ఎక్కువ మొత్తంలో ఇస్తేనే పనులు సాఫీగా సాగుతాయి. గతంలో అనేక సార్లు స్వయంగా తహశీల్దారే వెళ్ళి మీసేవా కేంద్రాలను తనిఖీ చేసి డబ్బులు ఎక్కువగా తీసుకుంటున్నారని హెచ్చరించినా ఫలితం లేదు వళ్ళ మామూళ్ళు షరామాములే అన్నట్లుగా వ్యవహరిస్తారు. గత నెలలో బ్రాహ్మణపల్లిలో రెవెన్యూ సదస్సును అధికారులు నిర్వహించారు. ఆసమయంలో భుసమస్యలపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా పరిష్కరమవుతాయని అధికారులు తెలపడంతో అక్కడి రైతులు మీసేవా కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్నారు. అయితే వారు అనేక సంవత్సరాలుగా వారి మొక్క వారసత్వ భూమి రికార్డుల్లో నమోదు కాక పోవడంతో నమోదు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిన రుసుము సరిపోదు దానికి అఫిడవిట్ సమర్పించాలి అని తెలిపి దానికీ పెద్ద మొత్తంలో డిమాండ్ చేయడంతో తమ వారసత్వ భూమి రికార్డుల్లోకి ఎక్కుతుందని భావించిన బాదితులకు చేదు అనుభవం ఎదురైంది. ఒక ఎకరాకు రూపాయలు 1వెయ్యి నుండి 4వేల వరకు డిమాండ్ చేయడంతో బాదితులు ఖంగుతిన్నారు. మొత్తంగా 60వేలు అవుతాయని అప్పుడే మీ పేరు మీద భూములు రికార్డుల్లోకి ఎక్కుతాయని తెలపడంతో ఈవిషయాన్ని వారికి సంబంధించిన వారికి తెలపడంతో ఈవిషయం వెలుగులోకి వచ్చింది. ఈవిషయంపై బాదితులు తహశీల్దార్ శ్రీనివాసులుకు పిర్యాదు చేయడంతో అక్రమంగా ఎక్కువ మొత్తంలో రైతులను డబ్బులు డిమాండ్ చేసిన వారికి నోటీసులకు జారీ చేశారు.

